# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 150 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 08 - జున్- 2025


## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆశావహులు



## నేను ఆపకుంటే భారత్, పాక్ మధ్య అణుయుద్ధం

భారత్-పాక్ మధ్య అణుయుద్ధాన్ని తానే నిలిపివేశానన్న డొనాల్డ్ ట్రంప్

వాణిజ్యం ఆపేస్తాననే బెదిరింపుతోనే ఇది సాధ్యమైందని వెల్లడి

ట్రంప్ వాదనలకు ఊహించని విధంగా మద్దతు పలికిన రష్యా

ఖండించిన భారత అధికారులు

అమెరికా ఉపాధ్యక్షుడి వద్ద భారత్ తన వైఖరిని స్పష్టం చేసినట్లు వెల్లడి

గతంలోనూ ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేసినట్లు గుర్తు చేసిన విశ్లేషకులు



ఢిల్లి : భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో తాను జోక్యం చేసుకుని అణు యుద్ధం సంభవించకుండా ఆపగలిగానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిగతా..2లో

## భారీ ఎన్‌కౌంటర్.. ఐదుగురు మృతి, వీరిలో ఇద్దరు ఆడవాళ్లు

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.

భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు.

మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు.



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఘటనాస్థలిలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. మిగతా..2లో

## దేశం మేలు కోరే ప్రతిపక్ష నాయకుడు కావాలి




- భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని..
- ప్రధానమంత్రి మోడీ పట్ల ఆయనకున్న ద్వేషం.. దేశం పట్ల ద్వేషంగా మారిందన్నారు.
- కాంగ్రెస్ పార్టీ అవాస్తవాలు ప్రచారం చేయడంలో మునిగిపోయిందన్నారు కిషన్ రెడ్డి.

ఢిల్లి: ప్రధాని నరేంద్ర మోదీ జి-7 సదస్సుకు ఆహ్వానించలేదంటూ అవాస్తవాలను కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. కెనడాలో జరగనున్న

## తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

- తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైంది.
- మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు.




## రాహుల్ గాంధీ "రిగ్గింగ్" కామెంట్స్‌పై ఎన్నికల సంఘం ఆగ్రహం..



ఢిల్లి: కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు "రిగ్గింగ్" చేయబడ్డాయని ఆయన వ్యాఖ్యానించడాన్ని ఈసీ తోసిపుచ్చింది. ఓటర్లు మోసపోయారనే ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. "ఓటర్లు ఏదైనా ప్రతికూల తీర్పు ఇచ్చిన తర్వాత, ఎన్నికల సంఘం రాజీపడిందని చెప్పడం ద్వారా దాని పరువు తీయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం" అని పోల్ సంఘం తన బలమైన పదాలతో కూడిన సమాధానంలో పేర్కొంది. మిగతా..2లో

## రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం.. సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించాం



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ మిగతా..2లో

## వానకు తడిసిముద్దైన జంట నగరాలు.. మరో 5 రోజులపాటు దంచికొట్టుడే!




- గత రెండు మూడు రోజులుగా వాతావరణంలో మళ్లీ మార్పులు ప్రారంభమైనాయి.
- హైదరాబాద్ నగరమంతా వర్షం దంచికొట్టింది.
- తెలంగాణలో రాగల 5 రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

హైదరాబాద్, జూన్ 7: తెలంగాణ రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల ఆగమనంతో

## పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే

# ఎవరినైనా వదులుకుంటా

- పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలకు నిర్ణయం
- ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై అమరావతిలో సమీక్షా
- అధికారంలో ఉన్న మనల్ని ప్రజలు అన్ని రకాలుగా గమనిస్తుంటారు కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం

### ఏడాదిలో స్పష్టమైన మార్పు చూపించామని,




అమరావతి : ఏడాది పాలనపై 12వ తేదీన నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతలకు పిలుపునిచ్చారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,

## పల్లా శ్రీనివాసరావు తండ్రి కన్నుమూత..

# సీఎం సంతాపం




- ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం కన్నుమూశారు.
- ఆయన మృతి పట్ల సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం తెలియజేశారు.
- పల్లా సింహాచలం మృతి పట్ల సీఎం చంద్రబాబుసహా, మంత్రులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు సంతాపం

విశాఖపట్నం, జూన్ 7: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు పితృవియోగం కలిగింది. ఈరోజు (శనివారం) కేర్ ఆస్పత్రిలో

## మహిళలను కించపరిస్తే సహించం..

# లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్

### అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం

- అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని మంత్రి లోకేష్ అన్నారు.
- మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు.
- జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు.




## బీసీ సంక్షేమ మంత్రి ఎస్. సవిత తీరుపై తీవ్ర చర్చ

- శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో ఓ అధికారి ఇచ్చిన బొకే విసిరివేత
- జూన్ 1న జరిగిన ఘటన, ఆలస్యంగా వెలుగు చూసిన వైనం
- నిత్యావసరాల పంపిణీ కార్యక్రమ సమీక్షలో ఈ ఘటన
- జిల్లా కలెక్టర్ చేతన్ సమక్షంలోనే మంత్రి అసహనం!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఓ అధికారిక కార్యక్రమంలో మిగతా..2లో

## చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాటపై కేంద్ర సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఆగ్రహం




- ప్రయాగ్‌రాజ్‌లో 66 కోట్ల మంది వస్తే, బెంగళూరులో 2 లక్షల మందిని నిర్వహించలేకపోయారని విమర్శ
- సీఎం, డిప్యూటీ సీఎంల ప్రచార ఆర్భాటమే ఘటనకు కారణమని ఆరోపణ
- సీఎం, డిప్యూటీ సీఎం తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్

## నేను ఆపకుంటే భారత్, పాక్ మధ్య అణుయుద్ధం

మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిడి తీసుకురావడం ద్వారానే ఇరు దేశాల మధ్య ఘర్షణలు ఆగిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఆశ్చర్యకరంగా, ట్రంప్ వాదనలకు రష్యా నుంచి మద్దతు లభించగా, భారత అధికారులు మాత్రం ఈ మధ్యవర్తిత్వ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ఈ విషయంపై తమ ఆందోళనలను నేరుగా తెలియజేశారు.

ట్రంప్ వ్యాఖ్యలు, రష్యా సమర్థన

శుక్రవారం ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడుతూ, డొనాల్డ్ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీకు తెలుసా, నేను ఒక పెద్ద సమస్యను పరిష్కరించాను, దాని గురించి ప్రజలు ఎక్కువగా మాట్లాడరు, నేను కూడా ఎక్కువగా చెప్పను. కానీ భారత్, పాకిస్తాన్ మధ్య అణు సమస్యను, బహుశా అణుయుద్ధాన్ని నివారించాను. నేను పాకిస్తాన్‌తో మాట్లాడాను, భారత్‌తో మాట్లాడాను, వారికి గొప్ప నాయకులు ఉన్నారు, కానీ వారు తీవ్రంగా ఘర్షణ పడుతున్నారు, అది అణుయుద్ధానికి దారితీసేది," అని ట్రంప్ తెలిపారు. ఘర్షణలు కొనసాగితే అమెరికాతో వాణిజ్యం నిలిపివేస్తామని హెచ్చరించిన తర్వాతే ఇరు దేశాలు దాడులు ఆపాయని ఆయన వివరించారు.

భారత్ తీవ్ర అభ్యంతరం

అయితే, అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలు దౌత్యపరమైన ప్రతిఘటనకు దారితీశాయి. అమెరికాలో పర్యటిస్తున్న అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ట్రంప్ మధ్యవర్తిత్వ వాదనలను అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వద్ద నేరుగా ప్రస్తావించినట్లు తెలిపారు. "ఉపాధ్యక్షుడు వాన్స్‌తో సమావేశం అద్భుతంగా, చాలా స్పష్టంగా జరిగింది. మధ్యవర్తిత్వం అనే ఈ ప్రశ్నకు మా వైఖరిని స్పష్టంగా తెలియజేశామని నేను భావిస్తున్నాను, ఉపాధ్యక్షుడు వాన్స్ మా వాదనలను పూర్తిగా అర్థం చేసుకున్నారు," అని థరూర్ వివరించారు.

## భారీ ఎన్‌కౌంటర్.. ఐదుగురు మృతి, వీరిలో ఇద్దరు ఆడవాళ్లు

యాంటీ-నక్సల్ ఆపరేషన్‌లో భాగంగా బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇప్పటివరకు, బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో కొనసాగుతున్న యాంటీ-నక్సల్ ఆపరేషన్ల సమయంలో భద్రతా దళాలు మొత్తం ఏడు మావోయిస్టు కార్యకర్తల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. వీటిలో కేంద్ర కమిటీ సభ్యుడు గౌతమ్ అలియాస్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ మృతదేహాలు ఉన్నాయి. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా, 2025 జూన్ 5, 6, 7 తేదీలలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌ల తర్వాత మొత్తం ఏడుగురి మావోయిస్టు మృతదేహాలను గుర్తించారు. 05 జూన్ 2025న, కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ అలియాస్ గౌతమ్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం, 06 జూన్ 2025న, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. తరువాత, 06, 07 జూన్ మధ్య సాయంత్రం జరిగిన ఎన్‌కౌంటర్‌ల సమయంలో, మరో మూడు మావోయిస్టు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. జూన్ 07న, భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల తర్వాత మరో రెండు మావోయిస్టు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్న ఐదు గుర్తు తెలియని మావోయిస్టు మృతదేహాలను గుర్తించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మృతదేహాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశాల నుండి రెండు -47 రైఫిల్స్‌తో సహా పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. 1. సుధాకర్ అలియాస్ గౌతమ్ - కేంద్ర కమిటీ సభ్యుడు 2. భాస్కర్ - తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు . గుర్తు తెలియని ఇద్దరు మహిళా మావోయిస్టు కార్యకర్తలు . గుర్తు తెలియని ముగ్గురు పురుష మావోయిస్టు కార్యకర్తలు

## వానకు తడిసిముద్దైన జంట నగరాలు..
## మరో 5 రోజులపాటు దంచికొట్టుడే!

గత కొన్ని రోజులుగా అడపాదడపా వర్షాలు పడుతూనే ఉన్నాయి. అయితే గత రెండు మూడు రోజులుగా వాతావరణంలో మళ్లీ మార్పులు ప్రారంభమైనాయి. దీంతో పగలి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగంతో ఎండలు దంచికొడుతున్నాయి. భానుడి ప్రతాపం చూపుతుండడంతో జనాలు అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం వరకు ఎండ తారెత్తించినా.. మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. హైదరాబాద్ నగరమంతా వర్షం దంచికొట్టింది. బోరబండ, అమీర్‌పేట, బంజారాహిల్స్‌లో మెహదీపట్నం తదితర ప్రాంతాల్లో వర్షం ధాటికి రహదారులు నీట మునిగాయి. శనివారం రాత్రి వరకు తెలంగాణలో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల 5 రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలో జూన్ 11 (బుధవారం) వరకు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడింది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడినట్లు తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు వాతావరణ కేంద్రం ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## దేశం మేలు కోరే ప్రతిపక్ష నాయకుడు కావాలి

జి-7 సదస్సుకు ప్రధానికి ఆహ్వానం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకుంద‌న్నారు. అయితే కెనడా ప్రధాని మార్క్ జే కార్నీ నరేంద్ర మోదీకి వ్యక్తిగతంగా ఆహ్వానించిన విషయాన్ని కిషన్ రెడ్డి హైలెట్ చేశారు. భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని.. వస్తువులు తయారీ, పంపిణీలో ఒక ముఖ్యమైన దేశం కాబట్టి జి-7 సదస్సులో పాల్గొనడం అవసరం అని కెనడా ప్రధాని పేర్కొన్నట్లు తన ట్వీట్‌లో ప్రస్తావించారు. రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై ద్వేషంతో వ్యవహరించడమే కాకుండా, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఎలా ప్రవర్తించాలన్న విషయంపై రాహుల్ గాంధీకి స్పష్టత లేక నకిలీ వార్తలను సర్కులేట్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానమంత్రి మోడీ పట్ల ఆయనకున్న ద్వేషం.. దేశం పట్ల ద్వేషంగా మారిందన్నారు. భారత్ పురోగతి సాధించడం, అభివృద్ధి చెందడాన్ని రాహుల్ సహించలేకపోతున్నారని కిషన్ రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్నారు. దేశం పలు అంశాల్లో విఫలం అవ్వాలని ఆయన కోరుకుంటున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అవాస్తవాలు ప్రచారం చేయడంలో మునిగిపోయిందన్నారు కిషన్ రెడ్డి. భారతదేశ ఎన్నికల ప్రక్రియ గురించి.. ఎలక్షన్ కమిషన్ పలు సార్లు క్లారిటీ ఇచ్చినా.. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను అణగదొక్కడానికి ప్రయత్నిస్తూ.. అవాస్తవాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. 'దేశానికి%ళ% అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే ప్రతిపక్షం, ప్రతిపక్ష నాయకుడు కావాలి' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ "రిగ్గింగ్" కామెంట్స్‌పై ఎన్నికల సంఘం ఆగ్రహం..

ముర్షిదాబాద్ అల్లర్లు.. తండ్రీకొడుకుల హత్యలో 13 మంది నిందితులు..

దీనికి ముందు, రాహుల్ గాంధీ ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఈసీ వ్యవహరించిందని, ఓటర్ల జాబితాలను నకిలీ ఓటర్లతో పెంచారని ఆరోపించారు. ఈ వాదనలపై ఈసీ స్పందిస్తూ.. మొత్తం ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, అన్ని రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు హాజరైనట్లు పేర్కొంది. అసాధారణ ఓటింగ్ గురించి కాంగ్రెస్ అధీకృత ఏజెంట్లు ఎప్పుడూ ఎటువంటి అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు లేవనెత్తలేదని కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషనర్లు, ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకాన్ని నియంత్రించే చట్టంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఎంపిక ప్యానెల్ నుంచి తొలగించడం ద్వారా కేంద్రాన్ని అనుకూల ఏర్పడిందని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలు ఆధారాలు లేనివని, గతేడాది మహారాష్ట్ర ఎన్నికల్లో ఓడిపోయిన కొద్దిసేపటికే కాంగ్రెస్ లేవనెత్తిన అన్ని ఆరోపణలకు సమాధానం ఇచ్చినట్లు పోల్ ప్యానెల్ చెప్పింది. "ఎన్నికల కమిషన్ డిసెంబర్ 24, 2024న కి ఇచ్చిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ బయటపెట్టింది, ఇది వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తుతూ ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది" అని తెలిపింది.

## బీసీ సంక్షేమ మంత్రి ఎస్. సవిత తీరుపై తీవ్ర చర్చ

వ్యవహరించిన తీరు విమర్శలపాలైంది. శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించిన ఆమె, ఓ అధికారి అందించిన పూల బొకేను కోపంగా వెనక్కి విసిరికొట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వేగంగా వ్యాపిస్తున్నాయి, దీనిపై పలువురు పలు రకాలుగా స్పందిస్తున్నారు. ఈ సంఘటన జూన్ 1వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని సీఎస్‌డీటీ (కాలేజ్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ టెక్నాలజీ)లో చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. నిత్యావసర సరుకుల పంపిణీ, రేషన్ షాపుల పునఃప్రారంభంపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి మంత్రి సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ అధికారి ఆమెకు స్వాగతం పలుకుతూ పూల బొకే అందించే ప్రయత్నం చేయగా, మంత్రి సవిత తీవ్ర అసహనంతో ఆ బొకేను వెనక్కి విసిరేయడం వీడియోలో కనిపించింది. ఆ బొకే అక్కడే ఉన్న మంత్రి గన్‌మన్‌కు తగిలి కిందపడిపోయినట్లు వైరల్ అవుతున్న వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఘటన జరిగిన సమయంలో జిల్లా కలెక్టర్ చేతన్ కూడా అక్కడే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ సంఘటనకు దారి తీసిన కచ్చితమైన కారణాలు ఏమిటన్నది ఇంకా తెలియరాలేదు. జూన్ మొదటి తేదీన జరిగిన ఈ ఉదంతానికి సంబంధించిన దృశ్యాలు కొన్ని రోజుల తర్వాత బయటకు రాగా, అవి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి.

## రాష్ట్రానికి కల్పతరువు కాళేశ్వరం..

అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 'తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది.

# పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటా

మొదటి పేజి తరువాయి

వివిధ స్థాయిల్లోని పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 12వ తేదీ సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై అమరావతిలో సమీక్షా సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏడాదిలో స్పష్టమైన మార్పు చూపించామని, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని చంద్రబాబు సూచించారు. వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు: ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నానని, ప్రతి సమాచారాన్ని తెప్పించుకుంటున్నానని వివరించారు. బాగా పని చేసిన వారికి ప్రోత్సహిస్తానని, పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటానని హెచ్చరించారు. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పని చేయాలని, ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచాం కదా అని ఎవరైనా ఓవర్ కాన్ఫిడెన్స్?కు పోతే వారికే ఎక్కువ నష్టం జరుగుతుందని తేల్చిచెప్పారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు అనేది తన ఆలోచన అని అధినేత వెల్లడించారు. గత ప్రభుత్వాన్ని భరించలేకే మనల్ని గెలిపించారు: అధికారంలో ఉన్న మనల్ని ప్రజలు అన్ని రకాలుగా గమనిస్తుంటారు కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలుముకుందని ధ్వజమెత్తారు. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారని గుర్తు చేశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారని మండిపడ్డారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని అసమర్థ పాలనతో పాతాళానికి తొక్కేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయన్న చంద్రబాబు, గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా ఓట్లువేసి గెలిపించారని స్పష్టం చేశారు.త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు: శాశ్వతంగా ప్రజలు మనతో ఉండేలా చూసుకంటూ మరింత నమ్మకాన్ని కలిగించాలని అభిప్రాయపడ్డారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు చేసి నివేదికలు తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. మంచి చేస్తే అభినందించి ప్రోత్సహిస్తానని, అవకాశాలు కల్పిస్తానని, తప్పు చేస్తే మాత్రం దూరం పెడతానని ఇందులో రాజీ లేదనే విషయాన్ని బాగా అర్థం చేసుకోవాలని తేల్చిచెప్పారు. ఏ ఒక్కరి చర్యల వల్ల వ్యవస్థకు నష్టం జరుగుతుంది అంటే అంగీకరించేది లేదని వెల్లడించారు. ఒకరిద్దరి వల్ల అక్కడక్కడా నష్టం కూడా జరుగుతోందని గుర్తు చేశారు. కొన్ని సందర్భాల్లో అడ్మినిస్ట్రేషన్?లో తప్పుల వల్ల, అధికారుల తీరు వల్ల కూడా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. మంత్రులు ఈ విషయంలో మరింత బాధ్యతగా ఉండాలని సూచించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని హెచ్చరించారు. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తానన్నారు. ఈనెల 12 లేదా 14లోపే తల్లికి వందనం: రాక్షసుల్లా ప్రవర్తిస్తూ ఎవరు ఎంత అడ్డు పడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదని వివరించారు. ఈ నెల 12 లేదా 14వ తేదీలోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 5 లక్షల కోట్ల పెట్టుబడులకు పాలనా అనుమతులు ఇచ్చామని, తద్వారా 4.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదిపై కట్టిన ఏ ఒక్క ప్రాజెక్టునూ తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించలేదని చంద్రబాబు గుర్తు చేశారు. పోలవరం బనకచర్ల అనుసంధానంపై కొందరు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ యోగా డే నిర్వహణలో పార్టీ శ్రేణులు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మహిళలను కించపరిస్తే సహించం.. లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

అమరావతి, జూన్ 7: అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### లోకేష్ ట్వీట్

మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు. అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు. అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి ట్వీట్ చేశారు.

అలాంటి వాళ్లకు తావులేదన్న మంత్రి

ఇక తిరుపతిలో ఓ వ్యాపారిని వైసీపీ నేత అనుచరులు బెదిరించిన దృశ్యాలను మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. కూటమి ప్రభుత్వంలో గూండాలు, రౌడీలకు చోటు లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అయిదేళ్ల అరాచక పాలనను భరించలేక ప్రజలు కూకటి వేళ్ళతో పెకలించారని... అయితే ఏడాది గడిచినా వైసీపీ పిల్ల సైకోలు పాత వాసనలు వీడకుండా అక్కడక్కడా దుశ్చర్యలకు పాల్పడుతున్నారని మంత్రి అన్నారు. తిరుపతిలో మోహనరావు అనే కారు స్పేర్ పార్టుల వ్యాపారి నుంచి వాటాల కోసం వైసీపీ నేత భూమన అభినయ్ అనుచరులు చైతన్య, సాయి, యశ్వంత్ విచక్షణారహితంగా దాడికి దిగారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రౌడీలు, గూండాలు, సైకోలకు తావులేదన్నారు. అటువంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి, నిందితులకు శిక్ష పడేలా చూడాలని పోలీసులను కోరుతున్నట్లు మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. వారిని కోరుతున్నాను.

# పల్లా శ్రీనివాసరావు తండ్రి కన్నుమూత.. సీఎం సంతాపం

మొదటి పేజి తరువాయి

పల్లా శ్రీనివాస్ తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం (93) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో కేర్ ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు పల్లా సింహాచలం. పరిస్థితి విషమించడంతో ఈరోజు ఆస్పత్రిలోనే ఆయన తుది శ్వాస విడిచారు. పల్లా సింహాచలం మృతి పట్ల సీఎం చంద్రబాబుసహా, మంత్రులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

సీఎం చంద్రబాబు సంతాపం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి పల్లా సింహాచలం మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థించారు. విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా 1994లో గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి సింహాచలం కృషి చేశారని కొనియాడారు. పల్లా కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సింహాచలం మృతికి చింతిస్తున్నా: డిప్యూటీ సీఎం పవన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి, విశాఖ%-%2 మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చెందారని తెలిసి చింతిస్తున్నానని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సుదీర్ఘ కాలంగా ప్రజా జీవితంలో ఉన్న ఆయన విశాఖ నగరం, పరిసర ప్రాంతాలలో సమస్యలపై పోరాడారన్నారు. ప్రజా పక్షం వహిస్తూ విశాఖపట్నం అభివృద్ధికి కృషి చేశారన్నారు. పితృ వియోగంతో బాధపడుతున్న పల్లా శ్రీనివాస రావు, వారి కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి పవన్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మంత్రి లోకేష్ ప్రగాఢ సంతాపం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతిపట్ల మంత్రి నారా లోకేష్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 1989 నుంచి తెలుగుదేశం పార్టీకి ఆయన సేవలందించారన్నారు. 1994లో జరిగిన ఎన్నికల్లో విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారన్నారు. పల్లా సింహాచలం సౌమ్యుడిగా పేరుగాంచారని తెలిపారు. శాసనసభ్యుడిగా ప్రజలకు అన్ని విధాల అండగా నిలిచారని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని... పల్లా కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మంత్రి సవిత దిగ్భ్రాంతి

మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతిపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సింహాచలం ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు. టీడీపీ అభివృద్ధికి పల్లా సింహాచలం అందించిన సేవలు మరువలేనివన్నారు. సింహాచలం మృతి పార్టీకి, ప్రజలకు తీరని లోటన్నారు. ఎమ్మెల్యేగా సింహాచలం అందించిన సేవలను విశాఖ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని మంత్రి సవిత పేర్కొన్నారు.

మంత్రి నారాయణ సంతాపం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం మృతికి మంత్రి నారాయణ సంతాపం తెలిపారు. సింహాచలం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాటపై కేంద్ర సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట ఘటనను ప్రయాగ్‌రాజ్ దుర్ఘటనతో పోల్చడంపై కేంద్ర సహాయ మంత్రి శోభా కరంద్లాజే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బెంగళూరులోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, "మీరు ప్రయాగ్‌రాజ్ ఘటన గురించి మాట్లాడుతున్నారు. అసలు అక్కడ ఎంతమంది గుమికూడారో మీకు తెలుసా? 66 కోట్లకు పైగా ప్రజలు ప్రయాగ్‌రాజ్‌కు తరలివచ్చారు. అలాంటిది మీరు బెంగళూరులో కేవలం 2 లక్షల మందిని కూడా సరిగ్గా నిర్వహించలేకపోయారు. ముంబైలో ఇలాంటిదే ఒక ఉత్సవం జరిగింది... అక్కడ 10 లక్షల మందికి పైగా హాజరైనా ఒక్క మరణం కూడా సంభవించలేదు" అని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి అన్నారు. కేవలం 40,000 మంది మాత్రమే పట్టే చిన్నస్వామి స్టేడియంలో కార్యక్రమం నిర్వహించి, ఈ గందరగోళం సృష్టించారని, ఇది కేవలం ప్రచారం కోసమేనని శోభా కరంద్లాజే ఆరోపించారు. "ఈ కార్యక్రమం ద్వారా ఎవరికి ఎక్కువ పేరు వస్తుందనే విషయంలో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్‌ల మధ్య పోటీ నెలకొంది. విధానసౌధ సమీపంలో జరిగే కార్యక్రమానికి అభిమానులను ఆహ్వానిస్తూ సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) జూన్ 3న తమ లెటర్‌హెడ్‌పై సిబ్బంది, పరిపాలనా సంస్కరణల శాఖ (డీపీఏఆర్) కార్యదర్శికి లేఖ రాస్తూ, సీఎం మరియు డిప్యూటీ సీఎం ఈ కార్యక్రమానికి హాజరై ఆర్సీబీ ఆటగాళ్లను సత్కరించాలని అభ్యర్థించింది. ఇప్పుడేమో 'మాకేమీ తెలియదు' అంటున్నారు" అని ఆమె విమర్శించారు. "ముందు మేజిస్టీరియల్ విచారణకు ఆదేశించారు. సీఎంకు వ్యతిరేకంగా ఒక డిప్యూటీ కమిషనర్ విచారణ చేయగలరా అని మేము ప్రశ్నించాం. ఆ తర్వాత మీరు మైఖేల్ డి'కున్హా కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కోవిడ్ కుంభకోణంపై విచారణకు డి'కున్హాను నియమించారు. ఆయన ఆ నివేదికను ఇంకా సమర్పించలేదు. మాకేమీ వ్యతిరేకత లేదు. రిటైర్డ్ న్యాయమూర్తులందరిలో ఆయన్నే ఎందుకు ఎంచుకున్నారు? మీ ఉద్దేశం ఏమిటి?" అని ప్రశ్నించారు. "ఈ విషాదాన్ని కప్పిపుచ్చడానికే మేజిస్ట్రీరియల్ విచారణ, డి'కున్హా కమిషన్ దర్యాప్తులకు ఆదేశించారు. సుమోటోగా స్వీకరించాలని కర్ణాటక ప్రధాన న్యాయమూర్తికి నేను లేఖ రాశాను. దానిని స్వీకరించారు. కానీ సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తిని నియమించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది" అని ఆమె అన్నారు. బెంగళూరు పోలీస్ కమిషనర్‌ను సస్పెండ్ చేయడాన్ని కూడా కేంద్ర మంత్రి తప్పుబట్టారు. "అసలు రాజీనామా చేయాల్సింది సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీ.కే. శివకుమార్. సిట్టింగ్ జడ్జితో ఈ విషయంపై దర్యాప్తు జరిపించాలి. ఈరోజు ఆర్సీబీ యాజమాన్య సిబ్బందిని అరెస్టు చేశారు. మిమ్మల్ని ఎందుకు అరెస్టు చేయకూడదు?" అని ఆమె నిలదీశారు. "ప్రభుత్వం అధికారులపై నింద మోపలేదు. కార్యక్రమానికి అనుమతి నిరాకరించిన అధికారులను మీరు సస్పెండ్ చేశారు. తమ పిల్లలు, బంధువులను కార్యక్రమానికి తీసుకెళ్లడానికి ఒత్తిడి తెచ్చి కార్యక్రమం నిర్వహించిన వారికి శిక్ష లేదా" అని ఆమె నిలదీశారు. "స్టేడియంలో మధ్యాహ్నం 3.45 గంటలకు తొక్కిసలాటలో ప్రజలు చనిపోయారు, మీరు సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభించారు. మరణాల గురించి బెంగళూరు నగర బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న సీఎం, డిప్యూటీ సీఎంలకు బాగా తెలుసు. అయినా విధానసౌధలో సంబరాలు కొనసాగాయి. అంటే, మీరు శవాలపై సంబరాలు నిర్వహించారు" అని శోభా కరంద్లాజే తీవ్రంగా ఆరోపించారు. "మీరే అనుమతి ఇచ్చి ఉంటే, పోలీసు అధికారులను ఎందుకు సస్పెండ్ చేశారు? ప్రభుత్వం సమాధానం చెప్పాలి. కావాలని పోలీసులు స్పష్టంగా చెప్పారు.

# తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, జూన్ 7: గత కొన్ని నెలలుగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపు (ఆదివారం) తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుంది. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. రేపు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై ఈరోజు రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. రేపు కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది



పోటీ పడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇక రేవంత్ కొత్త టీం ఎవరనేది రేపు (మే 8) తెలిసే అవకాశం ఉంది.

# సంపాదకీయం

## ఎన్నికల్లో రిగ్గింగ్ చేయడమెలా

పార్లమెంటులో నా ఉపన్యాసంలోను, అనంతరం విలేఖర్ల సమావేశంలోను గత ఏడాది నవంబర్‌లో మహారాష్ట్ర విధానసభ ఎన్నికలను నిర్వహించిన తీరు తెన్నుల పట్ల ఆందోళన వ్యక్తం చేశాను. మన దేశంలో ఎన్నికలు ఎప్పుడు, ఎక్కడ జరిగినా వాటి సక్రమ, నిష్పాక్షిక నిర్వహణను ప్రతిసారీ కానప్పటికీ అనేకసార్లు శంకించాను. చిన్నతరహా మోసం గురించి నేను మాట్లాడడం లేదుబీ మన జాతీయ సంస్థలను కైవసం చేసుకోవడంతో సహా సంభవిస్తున్న భారీ వంచనపై నా వ్యాకులతను వ్యక్తం చేస్తున్నాను. ఏమిటా వంచన? ఎన్నికల ఫలితాలను కుతంత్రంతో అనుకూలంగా మార్చుకోవడమే ఆ మోసం. అవును, మన ఎన్నికలలో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరుగుతోంది. అంతకు ముందు కొన్ని ఎన్నికల ఫలితాలు విడ్డూరంగా ఉన్నా 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల ఫలితాలు అసాధారణంగా ఉన్నాయి. ఆ అనూహ్య ఫలితాలు నన్నూ, మరెందరినో దిగ్భ్రాంతి పరిచాయి. విజయంపై ఆశోపహతులయినవారు తెంపరితనంతో భారీ రిగ్గింగ్‌కు పాల్పడి సాధించిన ఫలితాలవి. ఆ వంచనను కప్పిపుచ్చేందుకు సకల ప్రయత్నాలు చేసినప్పటికీ దాచిన వాస్తవాలు అన్నీ ఎలాంటి అనధికారిక మూలాధారాల ఆలంబనతో పనిలేకుండా అధికారిక గణాంకాల నుంచే బహిర్గతమయ్యాయి. అంచెలంచెలుగా ఆ అక్రమానికి పాల్పడేందుకు అనుసరించిన వ్యూహాలు, పద్ధతులు, ప్రక్రియలూ వెల్లడయ్యాయి. ఆ ఎన్నికల అక్రమం ఎలా మొదలై, ఎలా పరిపూర్తి అయిందో విపులంగా చూద్దాం. ప్రథమ పర్వం%-% ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించే అధికారులను నియమించే ప్యానెల్‌ను మార్చివేయడం: ఎన్నికల కమిషనర్లను ప్రధానమంత్రి, హోం మంత్రి 2:1 మెజారిటీతో ఫలప్రదంగా ఎంపిక చేయడాన్ని 2023 ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం సుసాధ్యం చేసింది. ఆ నియమకాలపై నిర్ణయం తీసుకునే త్రిసభ్య ప్యానెల్‌లో మూడో సభ్యుడు అయిన ప్రతిపక్ష నాయకుడి సూచన ప్రతిసారీ మెజారిటీ ఓట్లతో తిరస్కృతమవుతుంది.ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్‌లో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర కేబినెట్ మంత్రికి స్థానం కల్పించిన నిర్ణయం న్యాయబద్ధమైనది కాదు. నైతిక సమంజసత్వం లోపించిన నిర్ణయమది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘంలో తటస్థ మధ్యవర్తిని తొలగించేందుకు ఉన్నత పదవులలో ఉన్నవారు సంబంధిత నియామకాల చట్టాన్ని మార్చేందుకు పనిగట్టుకుని ఎందుకు ప్రయత్నించారు? ద్వితీయ పర్వం%-% నకిలీ ఓటర్లతో ఓటర్ల జాబితాను విస్తరించడం: 2019 విధానసభ ఎన్నికలలో మహారాష్ట్రలో నమోదైన ఓటర్ల సంఖ్య (ఎన్నికల సంఘం డేటా ప్రకారం) 8.98 కోట్లు. ఐదు సంవత్సరాల అనంతరం 2024 లోక్‌సభ ఎన్నికలకు ఆ ఓటర్ల సంఖ్య 9.29 కోట్లకు పెరిగింది. అయితే కేవలం ఐదు నెలల తరువాత నవంబర్ 2024 విధానసభ ఎన్నికల నాటికి ఆ ఓటర్ల సంఖ్య 9.70 కోట్లకు పెరిగింది. ఐదు సంవత్సరాల పాటు అతి నెమ్మదిగా 31 లక్షలు పెరిగిన ఆ ఓటర్ల సంఖ్య కేవలం ఐదు నెలల్లో, అవును ఐదు నెలల్లోనే 41 లక్షలకు ఉరుకులు పరుగులు తీసింది! ఇదొక ఆశ్చర్యకరమైన పెరుగుదల. ఇదెంత అపురూపమైన విషయమంటే నమోదైన మొత్తం ఓటర్లు 9.70 కోట్ల మంది కాగా ప్రభుత్వ సొంత అంచనాల ప్రకారమే మహారాష్ట్రలోని మొత్తం వయోజనులు 9.54 కోట్ల మంది మాత్రమే! తృతీయ పర్వం%-% జాబితాలో పెరిగిన ఓటర్ల సంఖ్య కంటే పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్ల సంఖ్య ఎక్కువ కావడం: ఓటుహక్కు వినియోగించుకున్నవారికి, పరిశీలకులకు నవంబర్ 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల పోలింగ్ యథాప్రకారం మామూలుగానే కన్పించింది. ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఎప్పుడూ సంభవించినట్టుగానే ఆ దినం మహారాష్ట్రలో ఎల్లెడలా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఓటు వేసి ఇళ్లకు వెళ్లిపోయారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ కేంద్రాలలోకి ప్రవేశించిన వారిని ఓటు వేసేంతవరకు అక్కడే ఉండిపోవడానికి అనుమతించారు.అయితే, ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద కొండవీడు చాంతాడులా బారులు తీరినట్లు గానీ, పెద్ద సంఖ్యలో గుమిగూడినట్లుగానీ పత్రికలు, ప్రసార సాధనాలు వెల్లడించనేలేదు. అయితే ఎన్నికల సంఘం భోగట్టా ప్రకారం ఓటు వేసేందుకు ఓటర్లు కిలోమీటర్ల పొడవునా బారులు తీరారు. సాయంత్రం 5 గంటల సమయానికి 58.22 శాతం మంది తమ ప్రజాస్వామ్య హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ వ్యవధి ముగిసిపోయినప్పటికీ ఓటు వేసేందుకు మరింత మంది పోలింగ్ కేంద్రాలకు వస్తూనే ఉన్నారు. మొత్తం ఓటర్లలో 66.05 శాతం మంది ఓటు వేశారని ఎన్నికల సంఘం ఆ మరుసటి ఉదయం వెల్లడించింది. పోలింగ్ వేళలు ముగిసిన తరువాత కూడా 7.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపింది. 7.83 శాతం పెరుగుదల 76 లక్షల ఓటర్లకు సమానం. మహారాష్ట్ర విధాన సభ ఎన్నికలలో అంతకు మునుపు ఎన్నడూ లేని విధంగా నవంబర్ 2024లో చాలా మంది నమోదిత ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ గడువు ముగిసే సమయానికి, ఆ తరువాత ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్ల సంఖ్య మధ్య తేడా 2009లో %-%0.50 శాతంబీ 2014లో 1.08 శాతంబీ 2019లో 0.54 శాతం కాగా 2024లో ఈ తేడా 7.83 శాతంగా ఉన్నది. చతుర్థ పర్వం%-% బోగస్ ఓటింగ్‌తో బీజేపికి సంఖ్యాధిక్యత: ఇంకా అనేక అవకతవకలు ఉన్నాయి. మహారాష్ట్రలో లక్ష పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అయితే కేవలం 85 నియోజకవర్గాలలోని 12,000 పోలింగ్ బూత్‌లలో మాత్రమే అదనంగా పోలింగ్ జరిగింది. గత లోక్‌సభ ఎన్నికలలో ఈ 85 నియోజకవర్గాలలోనే భారతీయ జనతా పార్టీ పరిస్థితి సజావుగా లేదు.

## ఎట్టకేలకు జనగణన



దేశంలో జనగణన నిర్వహించబోతున్నట్టు ఆరేళ్ల సుదీర్ఘ జాప్యం అనంతరం బుధవారం అధికారిక ప్రకటన వెలువడింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 16న విడుదల చేస్తామని, 2027 మార్చి 1తో ఈ మొత్తం ప్రక్రియ పూర్తవుతుందని అందులో తెలియజేశారు. అంటే ఆ ఏడాది ఫిబ్రవరి 28తో జనగణనను ముగిస్తారన్నమాట. మంచు కురిసే లద్దాఖ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో వచ్చే ఏడాది అక్టోబర్ 1కల్లా జనగణన ప్రక్రియ ముగుస్తుంది. అంటే సెప్టెంబర్ నెలాఖరుకు జనగణన పూర్తవుతుంది. ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఆ తర్వాతగానీ మెథడాలజీ తదితర వివరాలపై స్పష్టత రాదు. ప్రక్రియ ముగించదల్చుకున్న తేదీని గమనిస్తే వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి తుది గణాంకాలు వెల్లడికావొచ్చని తెలుస్తోంది. కనుక ప్రస్తుత లోక్‌సభ గడువు ముగిసేలోగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ఉండకపోవచ్చు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారి జనగణనతోపాటు కులగణన కూడా వుండబోతోంది. రాజకీ యంగా, సామాజికంగా సంచలనం కలిగించగల కులగణన స్వరూప స్వభావాలేమిటో తెలియా లన్నా నోటిఫికేషన్ వచ్చేవరకూ ఆగాల్సిందే. జనగణన రెండు దశల్లో వుంటుంది. మంచుకురిసే ప్రాంతాలు మినహా దేశంలో మిగిలినచోట్ల వచ్చే ఏడాది మార్చి%-%ఏప్రిల్ నెలల్లో తొలి దశఉంటుంది. అందులో నివాస గృహాలు, వాటి యాజమాన్య వివరాలు, నివాసం వుండేవారి సంఖ్య, వారికి ఎలాంటి సౌకర్యాలున్నాయో, ఏయే వాహనాలున్నాయో లెక్కేస్తారు. రెండో దశలో ఇంటి యజమాని పేరు, ఆయన భార్యాపిల్లలు, విద్యార్హతలు, ఉద్యోగ వ్యాపార వివరాలు, ఆదాయ వనరులు, కులమతాలు వగైరాలు తెలుసుకుంటారు. ప్రభుత్వాలకు డేటా ప్రాణప్రదమైనది. ఏ విధానం రూపొందించాలన్నా, ఏ పథకం ప్రవేశ పెట్టాలన్నా, ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నా వాటి లబ్ధిదారులెందరు, ప్రభుత్వ నిర్ణయాల ప్రభావం ఎందరిపై పడుతుంది వగైరా అంశాలన్నీ అవసరమవుతాయి. దేశంలో పట్టణీకరణ విస్తృతి, స్త్రీ పురుష నిష్పత్తి, కుటుంబాల ఆర్థిక స్థితిగతులు, వలసలు, నివాసగృహాల తీరుతెన్నులు వగైరాలన్నీ జనగణనలోనే వెల్లడవుతాయి. మహిళలకు అవసరమైన పథకాలకూ, దారిద్ర్య నిర్మూలన పథకాల రూపకల్పనకూ, గృహనిర్మాణం, ఉపాధి హామీ పథకం వంటివి ఎక్కడెక్కడ అవసరమో తేల్చుడానికి జనగణనే ఆధారం. ఒక్కమాటలో చెప్పాలంటే దేశ సంపూర్ణ ముఖచిత్రం ఈ జనగణన ద్వారా ఆవిష్కృతమవుతుంది. ఆఖరుగా 2011లో జనగణన జరిగింది గనుక 2021లో వాస్తవంగా తదుపరి జనగణన వుండాలి. అది మొదలుకాబోతోందని 2019 డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది కూడా. ఆ ప్రక్రియ తొలి దశ 2020లో మొదలయ్యేలోగానే కరోనా మహ మ్మారి విరుచుకుపడటంతో జనగణన కాస్తా మూలనబడింది. ఆ తర్వాతైనా దాన్ని ప్రారంభించా లన్న ఆసక్తి కేంద్రంలో ఎందుకనో కనబడలేదు. కారణాలేమిటో కూడా చెప్పలేదు. కరోనా ప్రభావం తగ్గాక ప్రపంచంలో అమెరికా, చైనా, జపాన్, జర్మనీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి 143 దేశాలు యుద్ధప్రాతిపదికన జనగణన పూర్తిచేశాయి. మనతోసహా 44 దేశాలు మాత్రమే దానికి దూరంగా వున్నాయి. కేంద్ర హోంశాఖ ప్రతినిధి చెప్పినట్టు అప్పుడు జనగణన పూర్తయిన దేశాల్లో లభ్యమైన డేటా నాణ్యమైనదీ, సమగ్రమైనదీ కాదని తేలివుండొచ్చు. కానీ విధాన నిర్ణయాల రూప కల్పనలో అక్కడి ప్రభుత్వాలకు ఎంతో కొంత పనికొచ్చింది. అసలు లేనిదానికన్నా ఇది మేలే. మన వరకూ చూస్తే జనగణన ఆలస్యం వల్ల విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్థితిగతులు వంటి 15 అతి కీలకమైన సర్వేలు నిలిచిపోయాయి. ఫలితంగా పథకాల అమలు చీకట్లో తడుములాటగా మిగిలింది. దేశంలో చాలామంది, ముఖ్యంగా రాజకీయంగా చురుగ్గా ఉండదల్చుకున్నవారు ఎదురు చూసేది నియోజకవర్గాల పునర్విభజన గురించే. 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973లో లోక్ సభ స్థానాల సంఖ్యను 543గా నిర్ధారించారు. ఆ తర్వాత పునర్విభజన జోలికెళ్తే సమస్య లెదురవు తాయన్న భయంతో రెండు రాజ్యాంగ సవరణల ద్వారా దాన్నే కొనసాగిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రా ల్లోనూ, తూర్పునున్న హిందీయేతర రాష్ట్రాల్లోనూ, దక్షిణాది రాష్ట్రాల్లోనూ కేంద్ర ప్రభుత్వ కుటుంబ నియంత్రణ సమర్థంగా అమలుకావటంతో జనాభా రేటు నియంత్రణలో వుంది. కానీ హిందీ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆ విషయంలో చొరవచూపలేదు. దాంతో అక్కడ జనాభా పెరిగింది. జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన ప్రక్రియవుంటుంది కనుక తమ ప్రాంతాల్లో లోక్‌సభ స్థానాలు గణనీయంగా తగ్గుతాయని హిందీయేతర రాష్ట్రాలు వాదిస్తున్నాయి. 2011నాటి జనగణన తుది ఫలితాలు 2013లో వెల్లడయ్యాయి. ఇప్పుడు కూడా అదే సమయంపడితే 2029లోగానీ పూర్తి ఫలితాలు రావు. ఆ తర్వాతే పునర్విభజన ప్రక్రియ ఉంటుందని భావించాలి. జాప్యం మాటెలావున్నా జనగణన ప్రారంభం కాబోతోందన్న ప్రకటన హర్షించదగ్గది. సాధా రణ ప్రజానీకానికి జనగణనపై పెద్దగా ఆసక్తివుండదు. కానీ విధాన నిర్ణేతలూ, విశ్లేషకులూ దీన్ని ప్రాణప్రదంగా భావిస్తారు. ఎందుకంటే అన్ని రకాల సర్వేలకూ ఇదే ప్రాతిపదిక. నేతలూ, పార్టీలూ సరేసరి. ఎవరినుద్దేశించి ఎలాంటి పథకాలు రూపొందించాలో, ఏ సమస్యల్ని ప్రధానంగా ప్రస్తావించాలో నిర్ణయించుకోవటానికి జనగణన తోడ్పడుతుంది. ఈ ప్రక్రియకు అధునాతన సాంకేతికతను సద్వినియోగం చేసుకోవటం, పారదర్శకతకు చోటీయటం అవసరం. ఇక 1931 తర్వాత తొలిసారి కులగణన జరుగుతున్నందువల్ల వివాదాలు తలెత్తకుండా జాగరూకతతో వ్యవహరించాలి.

## నీళ్లిచ్చినందుకా నోటీసులు?



ఎన్నడూ పారని కాల్వలు నిండుగా పారుతున్నాయి. బీడువారిన పొలాలన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయి. తద్వారా పంటలు విరివిగా పండుతున్నాయి. రైతుల ముఖాల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయి. రైతుల ఆదాయం ఇప్పుడు రెండింతలైంది. దీనికి కారణం ఎవరో వారికీ తెలుసు. కానీ, ఆ వాస్తవాన్ని కప్పిపుచ్చడానికి ప్రభుత్వంతో పాటు కొన్ని పత్రికలూ ప్రయత్నిస్తున్నాయి. బృహత్తర పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆదినుంచీ ఇదే రాద్ధాంతం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాలికి బలపం కట్టుకుని మరీ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే, ఆయనంటే గిట్టనివారు పనిగట్టుకొని మరీ విషప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పాలించింది కాంగ్రెస్, టీడీపీలే. ఆ పార్టీలు పేరుకే ప్రాజెక్టులు కట్టాయి. కానీ, నీళ్లు మాత్రం ఇయ్యలేదు. నీళ్లు లేనిచోట ప్రాజెక్టులు కట్టి తెలంగాణను మాయజేశారు. మా పాలమూరును దత్తత తీసుకున్నా కప్పెడు నీళ్లు ఇయ్యలే. గోదావరి, కృష్ణమ్మల ఒడ్డునే ఉన్న బిడ్డల గొంతు తడపలేకపోయారు ఆ మహా నేతలు. ఇదీ నాటి తెలంగాణ దీనస్థితి. 'మా నీళ్లు మాగ్గావాలె' అనే నినాదం ఎత్తిపట్టి, ఎలుగెత్తి చాటింది కేసీఆరే. మహోత్తర ఉద్యమంతో తెలంగాణను సాధించారు. ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని నడిపించారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు.. ఆ తర్వాత పరిస్థితులను పరికించి చూస్తే తెలిసిపోతుంది కేసీఆర్ ఏం సాధించారనేది. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సారెస్పీ అరువై ఏండ్ల చరిత్రను చూడండి. ఒక్క పంటకూ నీరందించని దుస్థితి. అదే ఎస్సారెస్పీ ఇప్పుడు రెండు తరి పంటలకూ నీరందిస్తున్నది. ఇదెలా సాధ్యమైంది? తెలంగాణలో పంట ఉత్పత్తి ఎలా పెరిగింది? అప్పుడు లేనిది, ఇప్పుడెలా సాధ్యమవుతున్నది. వీటన్నింటికీ సమాధానం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే. దాని ఫలితంగానే నాడు పల్లేర్లు మొలిచిన రేగళ్లలో నేడు గోదారి పరవళ్లు తొక్కుతున్నది. తెలంగాణ వరదాయిని అనే పేరును గోదావరి సార్థకం చేసుకుంటున్నది. అయినప్పటికీ ఈ ఫలితాలన్నింటినీ విస్మరిస్తూ రాజకీయ బేహారులు, కుహనా మేధావులు కాళేశ్వరంపై కక్షగడుతున్నారు, విష ప్రచారాలకు దిగుతున్నారు. తిప్పిపోతలని, కరెంటు చార్జీల భారమని, నిర్వహణ అసాధ్యమని అవాకులు, చెవాకులు పేలుతున్నారు. దీనికి కార ణం లేకపోలేదు. దశాబ్దాలుగా తాము సాధించలేని ప్రగతిని కేసీఆర్ పదేండ్లలో సాధించారని, మండుటెండల్లో మత్తళ్లు దుంకించారని, జలఫలాలను తెలంగాణ రైతాంగానికి అందించారనీ ఉమ్మడి ఏపీలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసేనాటికి ప్రధాన జలాశయం 12 టీఎంసీల సామర్థ్యం తగ్గిపోయింది. కాల్వలన్నీ పూర్తయ్యేసరికి మరో 10 టీఎంసీల సామర్థ్యం తగ్గింది. ఇక ఎస్సారెస్పీ స్టేజ్-1లో అంటే ఎల్ఎండీకి ఎగువన ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాల్వ 0-146 కిలోమీటర్ల వరకు 4,62,920 ఎకరాలు, దిగువన అంటే కాకతీయ కెనాల్ 146-284 కిలోమీటర్ల వరకు 5,05,720 ఎకరాలు, మొత్తంగా 9,68,640 ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సి ఉన్నది. అందులో 1/3 తరి, 2/3 మెట్ట పంటలకు నీరందేలా ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ, ఉమ్మడి పాలనలో ఏనాడూ స్టేజ్-1లో ఆ ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవు. ప్రాజెక్టు చరిత్రలో వానకాలం, యాసంగి కలిపినా మొత్తంగా 9 లక్షల ఎకరాలు దాటలేదంటే ఆ ప్రాజెక్టు దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఎస్సారెస్పీ మొదటి దశ ఆయకట్టుకే దిక్కు లేదంటే 1984లో రెండో దశ చేపట్టారు. కాకతీయ కాల్వను 284 కిలోమీటర్ల నుంచి 347 కిలోమీటర్లకు విస్తరించి మరో 4,40,000 ఎకరాలకు నీరందించాలని నిర్ణయించారు. రాష్ట్ర ఏర్పాటు నాటికి ఆ పనులేవీ పూర్తికాలేదు. మరోవైపు పూర్తయిన కాల్వలు సైతం నీళ్లివ్వకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన ఆయకట్టు అంతా కాగితాలపై తప్ప, వాస్తవంలో నాలుగైదు లక్షల ఎకరాలకు నీళ్లు పారడమే గగనమైంది. నిజాంసాగర్ కింద ఉన్న ఆయకట్టుదీ అదే దుస్థితి. చెరువుల కింద ఆయకట్టూ అంతమాత్రమే. కాళేశ్వరం పూర్తయిన తర్వాత స్టేజ్-1, స్టేజ్-2ల ద్వారా ప్రాజెక్టు కింద మొత్తం ఆయకట్టుకు రెండు పంటలకు నీరందుతున్నది. కేంద్రప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టు డీపీఆర్‌లో 18.25 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, వరదకాల్వ, సింగూరు ప్రాజెక్టుల కింద 18.82 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమే. కాళేశ్వరం ద్వారా తొలి ప్రయోజనం పొందేది, ప్రస్తుతం లబ్ధి పొందుతున్నది కూడా పైన పేర్కొన్న ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టు రైతాంగమే. ఆ ప్రాజెక్టుల్లో నీటి సరఫరాకు కాల్వల వ్యవస్థ సిద్ధంగా ఉండటమే అందుకు కారణం. పదేండ్లలో రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు మూడు రెట్లు పెరుగడానికి కాళేశ్వరం ప్రాజెక్టు దోహదం చేసిందనేది అక్షర సత్యం. వ్యవసాయ ఉత్పత్తులే కాదు, చేపల ఉత్పత్తి కూడా అదే స్థాయిలో పెరిగింది. ప్రజల ఆదాయం పెరిగినందువల్ల పరోక్ష పన్నుల రూపంలో కూడా గణనీయమైన ఆదాయం రాష్ట్ర ఖజానాకు చేరుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా రాబోయే వందేండ్ల వరకు హైదరాబాద్ నగరానికి నీటికి ఢోకా లేదు. తెలంగాణ ప్రగతిలో కీలకమైన కాళేశ్వరాన్ని చూసి ఓర్వలేక కొందరు.. తెలంగాణ బీళ్లకు నీళ్లు పారడం చూడలేక ఇంకొందరు.. దశాబ్దాల ఉమ్మడి పాలనా వైఫల్యాలను ఎత్తిచూపుతున్నదనే ఆక్రోశం.. తమ అసమర్థతను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో మరికొందరు రాజకీయ బేహారులు, అవకాశాల కోసం ఆ రాజకీయ నేతల పంచన చేరిన కుహనా మేధావులు ఇంకొందరు.. అంతా కలిసి ప్రాజెక్టుపై ముప్పేట దాడి చేస్తున్నారు. కట్టుకథలతో అప్రతిష్ట పాల్జేయాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ఎన్ని కుట్రలు చేయాలో అన్నీ చేస్తున్నారు. ఇప్పుడు మేడిగడ్డ బరాజ్ వంతు వచ్చింది. ఆ ఘటనను సాకుగా చూపి మొత్తంగా ప్రాజెక్టే నిరర్థకమనే విష ప్రచారాన్ని మళ్లీ ప్రారంభించారు. తెలంగాణ వ్యతిరేక శక్తులన్నీ కలిసి ఏకంగా కేసీఆర్‌ను దోషిగా చూపాలనే కుట్రలకు తెరలేపాయి. అందులో భాగంగానే ఈ కమిషన్ విచారణ, కేసీఆర్‌కు నోటీసులు. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ప్రజలను భ్రమల్లో కొంతకాలం ఉంచవచ్చేమో కానీ, ఎల్లకాలం ఉంచడం ఎవరితరమూ కాదు. ఎవరెన్ని విధాలుగా దుష్ప్రచారం చేసినా కేసీఆర్ రూపొందించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రగతి రథచక్రం. ఇది అక్షర సత్యం.

## భారతీయ సినిమాకు.. ఉర్దూ సొబగులద్దిన కవి



మనిషి జీవితానికీ, కవిత్వానికీ మధ్య గల దూరాన్ని వైరుధ్యాలను చెరిపేసిన కవి కైఫీ ఆజ్మీ. అభ్యుదయ సాహిత్యంతో ఆయన జీవితం పెనవేసుకుపోయింది. ఆచరణకు, ఆలోచనకు మధ్య హద్దులను కూడా చెరిపేసాడు. సమాజంలోని సామాజిక అంతరాలను రూపుమాపాలనే తపనతో వెలకట్టలేని సాహిత్యాన్ని మన ముందుంచారు..

### నాటి దారి దోపిడీలు ఇప్పుడు లేవు..

దోపిడీ సమాజంలో ప్రతి కవీ సామాజిక చట్రాన్ని మార్చడానికి రచనలు చేయాలని చెప్పారు. అప్పుడే ఆ కవిత్వానికి సార్థకత చేకూరుతుందన్నారు. ఆ స్పృహతోనే తన కవిత్వం రాశారు. మార్క్సిస్టు కవిగా అర శతాబ్ది పాటు రచనలు చేశారు..

ఈ కుల వివక్ష వ్యాఖ్యలు కరెక్ట్ కాదు..

భాష సరళంగా ఉన్నప్పటికీ..

కైఫీ ఆజ్మీ భావోద్వేగభరితమైన, చిరస్మరణీయమైన కవిత్వాన్ని రాశారు. ప్రేమ, సామాజిక దోపిడీ అన్యాయం లాంటి అంశాలను ఆయన తరచుగా తన కవితల్లో స్పృశించారు. కైఫీ ఆజ్మీ కవిత్వంలో భాష సరళంగా ఉండి భావాలు అత్యంత లోతుగా ఉంటాయి. ఆయన రచనలు భావోద్వేగాలకు, వ్యక్తిగత అనుభూతులకు అద్భుతంగా అనుసంధానం అవుతాయి. అందుకే ఆయన కవిత్వం ఇప్పటికీ ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది.

పట్టు తప్పుతున్న పల్లె పాలన..

'ఈ జీవితాన్నీ ఈ శరీరాన్నీ/ ఇప్పుడే అర్పిస్తున్నాను/ ఇప్పుడు ఈ దేశం / మీ చేతుల్లోనే వుంది జీవించేందుకు ఎన్నో వసంతాలున్నాయి/ కానీ జీవితాన్ని త్యాగం చేసే / కాలం తరుచుగా రాదు/అందాన్నీ ప్రేమనీ వదిలిపెట్టి / రక్త స్నానం చేయని/ యవ్వనానికి ఏమి విలువ/ ఈ రోజు భూమే నా వధువైంది, /ఓ స్నేహితులారా... ఇప్పుడే అర్పిస్తున్నాను / ఈ శరీరం, ఈ జీవితం, ఓ స్నేహితులారా' 1964లో హాకీఖత్ సినిమా కోసం కైఫీ రాసిన ఈ పాట యుద్ధరంగంలోని సైనికులకు ఎంత ఉత్తేజితంగా ఉంటుందో చెప్పనలవి కాదు.

స్థానిక ఎన్నికల్లో.. బీసీ రిజర్వేషన్ అమలు పరుస్తుందా?

11 ఏళ్ల ప్రాయంలో సంచలనం..

1919 జనవరి 14న ఉత్తరప్రదేశ్‌లోని ఆజమ్‌ఘర్ జిల్లాలో మిజ్వాన్ అనే చిన్న పల్లెలో జన్మించిన కైఫీకి తిరుగుబాటు తత్వం చిన్ననాడే అలవడింది. చిన్న వయస్సులోనే కవిత్వం రాయడం ప్రారంభించారు. అరబిక్, పర్షియన్, ఉర్దూ భాషల్లో లక్నో, అలహాబాద్ విశ్వవిద్యాలయాల పరీక్షలు రాసి పాసయ్యారు. ఒకసారి ఒక ముషాయిరాకు కైఫీకి ఆహ్వానం వచ్చింది. అప్పుడాయనకు కేవలం 11 ఏళ్ల వయస్సు 'ఇత్నాతో జిందగి మే కిసికి ఖలాల్ పడే హన్స్‌నే సే హెూ సుకూన్ నా రోనే సే కల్ పడే' అని ప్రారంభమయ్యే ఆ ఘజల్‌ను బేగమ్ ఆక్తర్ పాడారు. అది అప్పుడు భారతదేశాన్ని ఉర్రూతలూగించింది.

అట్టడుగు వర్గాల ప్రతినిధిగా..

పదకొండేళ్లకే కవిగా పేరు ప్రతిష్టలు పొందిన కైఫీ చాలా మంది ఉర్దూ కవుల మాదిరిగానే మొదట్లో ప్రేమ కవిత్వమే రాశాడు. అభ్యుదయ రచయితల సంఘం ఆయన కవితా మార్గాన్ని మార్చేసింది. తన కవిత్వానికి సామాజిక స్పృహను జోడించారు. దీని వల్ల కైఫీ కవిత్వం భావోద్వేగ సాంద్రతతో విశిష్టతను సంతరించుకుంది. సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రతినిధిగా ఆయన కవిత్వం నిలబడింది. అభ్యుదయ రచ యితల ఉద్యమంతో మమేకమయ్యాక 1943 ఆయన కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు. పార్టీ ఆదేశం మేరకు ముంబాయిలోని కార్మికుల మధ్య పని చేశారు.

ముషాయిరా కుదిర్చిన బంధం

1942 నాటి మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమంతో ప్రేరణ పొందిన ఆయన ఉర్దూ వార్తాపత్రిక కోసం వ్యాసాలు రాయడానికి ముంబైకి వెళ్లారు. అదే సమయంలో దేశంలో ఎక్కడ ముషాయిరా జరిగినా ఆయన హాజరవుతూ వచ్చారు. ఒక ముషాయిరాలో పాల్గొనడానికి 1947లో ఆయన హైదరాబాద్ వచ్చారు. అక్కడ ఆయనకు షౌకత్‌తో పరిచయమైంది. ఆ పరిచయం ప్రేమగా మారి వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. కైఫీ భార్య షౌకత్ మంచి నటి కూడా. ఆమె సినిమాల్లో, నాటకాల్లో వేషాలు వేశారు.. ఉర్దూ సాహిత్యాన్ని భారతీయ సినిమాకు తీసుకువచ్చిన ఘనత కైఫీకే చెందుతుంది. 'హీర్ రాంజా' అనే సినిమాకు స్క్రిప్టు రాశారు. ఆ సినిమాలో ఆయన చేసిన ప్రయోగం ఎందరో మన్ననలు అందుకుంది. సినిమా కూడా హిట్టయింది. కైఫీ సినిమాలకు ఎన్నో పాటలు ముఖ్యంగా గురుదత్ సినిమాలకు కైఫీ రాసిన పాటలు గొప్ప భావ సాంద్రతతో నేటికీ నిలబడ్డాయి. కాగజ్ కె ఫూల్, హీఖీఖత్, హీర్ రంఝా, హస్తే జక్మే వంటి సినిమాలకు రాసిన ఆయన పాటలు శ్రోతల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయి.

అసంఖ్యాక అవార్డులు..

కైఫీ అజ్మీ ఎన్నో సాహిత్య అవార్డులు అందుకున్నారు ' ఆవారే సజ్దే'కు ఉత్తరప్రదేశ్ ఉర్దూ అకాడమీ అవార్డు, సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు, సాహిత్య అకాడమీ అవార్డు లభించాయి. ఉర్దూ సాహిత్యానికి చేసిన సేవలకు గాను మహారాష్ట్ర ఉర్దూ అకాడమీ ప్రత్యేక అవార్డు ఇచ్చి ఆయ నను సత్కరించింది.

## యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే ఆరోగ్యం మెరుగు.
### జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ



అనంతపురర్ : యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. శనివారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా అనంతపురం పట్టణం బళ్ళారి రోడ్డు ఎం వై ఆర్ కళ్యాణమండపంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ యోగాసనాలు, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు.డిఎం అండ్ హెచ్ ఓ ఈబి దేవి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నకు తప్పకుండా హాజరు హాజరుకావాలని పిలుపునిచ్చారు.జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. దైనందిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్ కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతతతో ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డి ఎం అండ్ హెచ్ ఓ డా. ఈబీదేవి, డిపిఓ నాగరాజు, డిఐపిఆర్ఓ పి. గురుస్వామి శెట్టి, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ భాస్కర్, డాక్టర్ లాల్య నాయక్, ఈషా ఫౌండేషన్ స్వామీజీ దక్షరి, ఈషా ఫౌండేషన్ వాలంటీర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్, పంచాయతీరాజ్ సిబ్బంది, సచివాలయాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే రోల్ మోడల్ గా
## విఆర్ హైస్కూల్ ఉండబోతుంది..
### పొంగూరు షరీణి



నెల్లూరు : దేశంలోని రోల్ మోడల్ గా వీఆర్సి హైస్కూల్ ఉండబోతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు.. ఈ సందర్భంగా విఆర్ హై స్కూల్ లో జరుగుతున్న అధునీకరణ పెయింటింగ్ పనులు , గ్రౌండ్ లో ప్లే ఎక్విప్ మెంట్ ఏర్పాట్లు.. క్లాస్ రూముల్లో డిజిటల్ ఎక్విప్ మెంట్ , ఫర్నిచర్ ఏర్పాటుపై పరిశీలించి ఎన్సిసి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.. అనంతరం పొంగూరు షరీణి మీడియాతో మాట్లాడారు.. మా నాన్న నారాయణ గారు పేద కుటుంబం నుంచి వచ్చారని.. పేదల కష్టాలు మా కుటుంబానికి బాగా తెలుసన్నారు.. విఆర్సీలోనే చదివి మా నాన్నగారు ఉన్నత స్థాయికి ఎదిగారాని.. ఆమె కొనియాడారు.. రాష్ట్రానికి గవర్నర్ ని అందించిన ఘనమైన చరిత్ర నెల్లూరు విఆర్సీకి ఉందని హర్షం వ్యక్తం చేశారు.. మూత పడ్డ వీఆర్ హై స్కూల్ ని నిరుపేదపిల్లల కోసం ఆధునీకరించాలని నాన్నగారు సంకల్పిమని.. అదే బాధ్యతను నకు అప్పగించారన్నారు. ఆధునీకరణ పనులు పూర్తి కావొచ్చాయన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్స్ కి ధీటుగా వీఆర్సీ రూపుదిద్దుకొంటోందని తెలిపారు.. వి ఆర్ హై స్కూల్ లో ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని.. డిజిటల్ విద్యను పేదపిల్లలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు.. మంచి వాతావరణంలో విద్యాబోధన అందించడమే లక్ష్యం అన్నారు.. ఏపీని డిజిటల్ రాష్ట్రంగా చేయాలన్నది సీఎం చంద్రబాబు , మంత్రి లోకేష్ , నాన్నగారి సంకల్పం వెల్లడించారు.. దేశంలోనే రోల్ మోడల్ గా విఆర్సీ ఉండబోతోందని ఘంటాపథంగా చెప్పారు.

## నన్ను నడిపించిన నాన్నను ఎప్పటికీ మరువలేను
### తన తండ్రి కొండన్న జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
### కొండన్న ఘాట్ వద్ద ఘనంగా నివాళులు... అన్నదాన కార్యక్రమం





అనంతపురం : నా చేయిపట్టుకుని నడిపించి.. నా జీవన ప్రయాణంలో ఎన్నో కష్టాల్లో తోడున్న నా తండ్రి ధర్మవరపు కొండన్నను ఎప్పటికీ మరువలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో కొండన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తన తల్లి, సోదరుడు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి కొండన్న ఘాట్ వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తన తండ్రితో ఉన్న అనుబంధం గురించి నెమరు వేసుకున్నారు. ఒకప్పుడు చేయి పట్టి బడికి పంపించి.. పెళ్లి చేసి, భర్త మరణంతో దుఃఖసాగరంలో ఉన్నప్పుడు చేయి పట్టి నిలబెట్టి.. అనుక్షణం నా వెంట ఉన్న వ్యక్తి నా తండ్రి అన్నారు. నా కష్ట సుఖాల్లో ఎప్పుడూ తోడుగా ఉన్నారన్నారు. తండ్రి మరణం అందరిబిడ్డల్లాగే నాకు కూడా తీరని లోటని.. ఆయన్ని ఎప్పటికీ మరువలేనని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## బక్రీద్ వేళ జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు
### జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం : అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోబక్రీద్ పండుగ పురస్కరించుకుని అన్ని ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుని ఎటువంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల జారీ చేశారు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఈరోజు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మసీదులు, ప్రార్థనా స్థలాలు, ఆయా పరిసరాల్లో పోలీసులు నిఘా పెంచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు.అనుమానాస్పద వ్యక్తులు ఆయా పరిసరాలలో సంచరించకుండా మరియు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. బక్రీద్ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సులభతరం చేశారు

# షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

### ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి
### వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : ఈనెల 9వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించే షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి యోగాంధ్ర కార్యక్రమం, షైనింగ్ స్టార్స్ కార్యక్రమం, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, తదితర అంశాలపై డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన షైనింగ్ స్టార్స్ కార్యక్రమం కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల నగదు చొప్పున అందజేయాలని ఆదేశించారు. జిల్లా కార్యక్రమానికి సంబంధించి వెన్యూ గుర్తించాలని, ఈ కార్యక్రమం కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈనెల 8వతేదీన ఆదివారం నగరంలోని శిల్పారామంలో చేపట్టే యోగాంధ్ర కార్యక్రమం కోసం లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలన్నారు. ఈనెల 12వ తేదీ కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 11వ తేదీన వివిధ మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రారంభోత్సవాలు చేయాలన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా మంజూరులు ఇచ్చి ప్రారంభోత్సవాలు చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, పీఆర్, ఇంజనీరింగ్, ఇతర శాఖల వారు మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పలు రకాల ఆస్తులను కూడా పంపిణీ చేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలోని గ్రామాలలో ఫారంపాండ్లు, ఇతర అభివృద్ధి పనులు ప్రారంభించాలని, ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మీ నియోజకవర్గ స్థాయిలో మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, నియోజకవర్గ స్థాయిలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 నుంచి 8:30 వరకు అమరావతిలో ఒక కార్యక్రమం ఉంటుందని, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు అందులో పాల్గొనాలని, ఈ విషయం వారికి తెలియజేయాలన్నారు. జిల్లా అధికారులు టీం అప్రోచ్ తో సమన్వయం చేసుకొని ఆయా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు మండల స్థాయి అధికారులు సంపూర్ణ సహకారాన్ని అందించాలని ఆదేశించారు.

# రాజకీయాలలో విశ్వసనీయత ఎంత ముఖ్యమో
# పాలనా వ్యవస్థ జవాబుదారీతనం కూడా అంతే అవసరం.

### ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా, డిజిటల్ ఆరోగ్య సేవలు, ఎన్ఫోర్స్మెంట్ పై దృష్టి సారిస్తాం
### లక్ష ప్రాంతాలలో 2 కోట్లకు పైగా భాగస్వాములతో యోగాంధ్ర కార్యక్రమంతో ఆరోగ్యాంధ్ర దిశగా అడుగులు
### కూటమి ప్రభుత్వం 1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిని నివేదిక రూపంలో వెల్లడించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్, శనివారం విజయవాడ లోని ఓ హోటల్లో మీడియా మిత్రులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో వైద్య ఆరోగ్య శాఖ లో చోటు చేసుకుంటున్న మార్పులు మరియు ప్రగతికి కారణమైన టువంటి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, అధికారులకి, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలియచేసారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగానే మరియు వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సర కాలం పాటు కూటమి ప్రభుత్వం ఎంతో జవాబు దారీతనంతో వ్యవహరించిందన్నారు. అందులో భాగంగానే వైద్య శాఖలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు గల సిబ్బంది సహకారంతో తులనాత్మక, గుణాత్మక, సకారాత్మక మార్పులు తీసుకురాగ లిగామని , తద్వారా ప్రజలకి అందుతున్న నాణ్యమైన సేవలు మౌలిక సదుపాయాల కల్పన, డయాగ్నస్టిక్ పరికరాల పెంపు, సమయానికి డ్యూటీకి రావడం, పేషంట్ల పట్ల నిబద్ధతగా వ్యవ హరించడం వంటి అంశాలే దీనికి ప్రమాణం అన్నారు.అంతే కాకుండా 2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కింద 30కి పైగా పథకాల్ని అమలు చేసిన తీరు, సాధించిన ఫలితాల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.100 కోట్లను ప్రోత్సాహక బహుమతిగా విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ గుర్తింపు ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిబద్ధత, పథకాల అమలులో అవలంబించిన విభిన్న వైఖరికి కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సహకమే నిదర్శనమన్నారు.గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలందించడానికి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆలోచనల మేరకు దేశవ్యాప్తంగా గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాన్ని చేపట్టారని, ఇందులో భాగంగా గత ప్రభుత్వ హయాంలో కేవలం 3,000 మందిరాల్ని మాత్రమే నిర్మించిందని, కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 3,318 భవనాల నిర్మాణాలకు కేంద్ర అనుమతి పొంది రూ.1,065 కోట్లతో నిర్మాణ పనులను చేపట్టారని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ప్రజారోగ్యానికి మేలు చేసే క్రిటికల్ కేర్ బ్లాకులు గత ప్రభుత్వ హయాంలో 14 మాత్రమే మంజూరు కాగా, కూటమి ప్రభుత్వం అదనంగా మరో 10ని సాధించిందని మంత్రి తెలిపారు. ఈ విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ బ్లాకులపై ఇప్పటి వరకు అయిన రూ.90 కోట్ల ఖర్చులో కూటమి ప్రభుత్వం గత ఒక ఏడాదిలోనే రూ. 62 కోట్లు ఖర్చు చేసి తన విశిష్టతను చాటుకుందని మంత్రి వివరించారు.రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరెటరీల్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, కూటమి ప్రభుత్వ ఒక ఏడాదిలోనే అటువంటి మరో 13 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. సర్వజనాసుపత్రుల్లో ఈ సామర్థ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం ఒక ఏడాదిలో 3,200లకు పైగా ఆధునిక పరీక్షా పరికరాల్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు.రోగ నిర్ధారణ పరీక్షల్ని ప్రజల ఇంటి వద్దే చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రభావంతమైన చర్య చేపట్టిందని, ఇందులో భాగంగా 104 సంచార వైద్య వాహనాల ద్వారా ఇళ్ల వద్దనే 47 పరీక్షలు చేస్తారని, ఈ దిశగా పైలెట్ ప్రాజెక్టు కుప్పంలో అమలు చేయబోతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. క్యాన్సర్ మరియు గుండె జబ్బుల నివారణకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యల్ని చేపట్టిందని మంత్రి తెలిపారు. అదే రీతిన నవ సమాజ స్థాపనకు ప్రధాన కారకులయ్యే స్కూలు విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని ముందుగానే గుర్తించి తగు నివారణ చర్యల్ని చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేప్పట్టిన స్క్రీనింగ్ కార్యక్రమాలు మంచి ఫలితాల్నిస్తున్నాయని మంత్రి వివరించారు. సమావేశంలో భాగంగా సంవత్సర కాలం పాటు వైద్య రంగంలో కూటమి ప్రభుత్వం చేసిన కృషి వలన వచ్చిన మార్పులను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నివేదిక వెల్లడించడం జరిగింది. అందులోని ముఖ్యంశాలు:1) ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది హాజరు 2023-24లో నమోదైన దానికంటే గతేడాదిలో 7.42 శాతం నుండి 14.20 శాతానికి పెరిగింది.2) సిబ్బంది హాజరు మెరుగవడంతో ఓపీ సేవలు 8 శాతం, ఐపి సేవలు 17.61 శాతం మేరకు పెరుగుదల.3) రోగ నిర్ధారణ పరీక్షల్లో 7.20 శాతం వృద్ధి నమోదు. 4) ఈ మార్పుల కారణంగా ప్రభుత్వాసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం భారీగా పెరిగినట్లు ఐవిఆర్‌యస్ సర్వేల్లో వెల్లడైంది.5) ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది కొరతను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం 8,619 నియామకాల్ని చేపట్టి 2,362 వైద్యుల్ని, 209 ఇతర సిబ్బందిని ఇప్పటికే నియమించింది,6) ఎన్సీడీ 3.0 సర్వేలో భాగంగా రాష్ట్రంలో 18 ఏళ్ల వయసుకు మించి ఉన్న 4.1 కోటి జనాభాలో 2.71 కోట్ల మందికి నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కు సంబంధించి స్క్రీనింగ్ చేయడం జరిగింది.7) రాష్ట్రంలోని 69 లక్షల మంది స్కూలు విద్యార్థుల్లో 58 లక్షల మందికి వివిధ లోపాల్ని గురించి సర్వే చేశారు. 8) గుండె పోటు వచ్చిన వారికి అత్యంత కీలకమైన మొదటి గంటలో టెనెక్టిప్లేస్ అనే ఇంజక్షన్ ఇచ్చి స్టెమీ ప్రోగ్రాం కింద 2,650 మంది విలువైన ప్రాణాల్ని రక్షించడం జరిగింది.గత ప్రభుత్వ పాలన వలన ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, వారి వైఖరి హామీలు గాంబీర్యం ...అమలులో డొల్లతనం అన్న రీతిగా సాగిందని, దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధుల దారి మళ్లింపు, రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకపోవడం వంటి చర్యలతో ప్రజారోగ్య రంగం పలు సమస్యలపాలైందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. రూ.8,400 కోట్ల ఖర్చుతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ఒకే సారి నిర్మిస్తామంటూ డ్రామాలు చేసి, అధికారం నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 14 శాతం మాత్రమే ఖర్చు చేసిందని, అదే రీతిన రూ.12,000 కోట్ల ఖర్చుతో నాడు-నేడు కార్యక్రమంపై నానా హంగామా చేసి పదవి నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి వివరించారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి సూచనల మేరకు జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రాంతాల్లో 2 కోట్ల పైగా భాగస్వాములతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ ను సాధించే దిశగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు , రానున్న కాలంలో డిజిటల్ ఆరోగ్య సేవలు, కల్తీలేని ఆహార పదార్థాలు మరియు నాణ్యమైన మందుల్ని ప్రజలకు సరఫరా చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టం చేసే విషయంపై దృష్టి సారిస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు,ఈ సమావేశానికి వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు, కమీషనర్ డాక్టర్ జి.వీరపాండియన్ మరియ ఇతర అధికారులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు

## హనుమంత వాహనంపై
## శ్రీ గోవిందరాజస్వామి వైభవం



తిరుపతి : తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం ఉదయం 7 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా ప్రసిద్ధిగాంచినవాడు హనుమంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్త్వాన్ని బోధించినట్టు ప్రాచీనవ్మాయం నుండి తెలుస్తోంది. బుద్ధి, బలము, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, అజాడ్యం, వక్తృత్వం హనుమంతుని స్మరిస్తే లభిస్తాయి. శరణాగతికి ప్రతీకగా స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగుతారు.అనంతరం ఉదయం 10.00 నుండి 11.00 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్ళతో అభిషేకం చేశారు.మధ్యాహ్నం 3 గంటలకు వసంతోత్సవం వైభవంగా జరగనుంది. అనంతరం శ్రీవారు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరిస్తారు. రాత్రి 7 గంటలకు గజ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటి ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, విశేష సంఖ్యలో భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## చిన్న బడి... పెద్ద మార్పు!

పరీక్షలూ హోంవర్కులూ ఉండవు. గంట గంటకీ బెల్లు కొట్టరు, టీచర్లు మారరు. ఇష్టమైన సబ్జెక్టు రోజంతా చదువుకున్నా అడిగేవారుండరు. సందేహాలుంటే అడగడానికి టీచరేమంటారోనని సందేహించనూ అక్కర్లేదు. కేవలం చదువుతో సరిపెట్టకుండా చూసి, చేసి నేర్చుకుంటారు. ఇలాంటి ఎన్నో ప్రత్యేకతలు ఉన్న 'మైక్రో స్కూల్స్' నిశ్శబ్ద విప్లవంలా నగరాల్లో విస్తరిస్తున్నాయి. పరీక్షలూ హోంవర్కులూ ఉండవు. గంట గంటకీ బెల్లు కొట్టరు, టీచర్లు మారరు. ఇష్టమైన సబ్జెక్టు రోజంతా చదువుకున్నా అడిగేవారుండరు. సందేహాలుంటే అడగడానికి టీచరేమంటారోనని సందేహించనూ అక్కర్లేదు. కేవలం చదువుతో సరిపెట్టకుండా చూసి, చేసి నేర్చుకుంటారు. ఇలాంటి ఎన్నో ప్రత్యేకతలు ఉన్న 'మైక్రో స్కూల్స్' నిశ్శబ్ద విప్లవంలా నగరాల్లో విస్తరిస్తున్నాయి. ఆరేళ్ల పాపాయి డ్రాయింగ్ బుక్‌లో బొమ్మ గీస్తోంది. ఏ తరగతిలోనూ చదువు మీద శ్రద్ధపెట్టదని, ఎప్పుడూ పిచ్చిగీతలు గీస్తుంటుందని తల్లికి ఫిర్యాదు చేస్తూ 'ఏం బొమ్మ వేస్తున్నావు' అడిగింది టీచరు ఆ అమ్మాయిని. 'దేవుడి బొమ్మ' సీరియస్‌గా చెప్పింది పాప. 'కానీ దేవుడెలా ఉంటాడో ఎవరికీ తెలియదే?' అంది టీచర్. 'ఒక్క నిమిషం... ఇప్పుడే తెలుస్తుంది' తలెత్తకుండా బొమ్మ గీస్తూనే చెప్పింది పాపాయి. ఆ సమాధానానికి టీచరు బిత్తరపోయినా తల్లి మనసు విప్పారింది. 'పిల్లలందరూ పుట్టుకతోనే చిత్రకారులు' అన్న పికాసో మాట గుర్తొచ్చింది. పాపాయికి తగిన స్కూలు వెతకాలని నిర్ణయించుకుంది ఆ తల్లి. విద్యకి అక్షరజ్ఞానం ఎంత అవసరమో సృజనాత్మకత కూడా అంతే ప్రధానం. కానీ బట్టీమయమైపోయిన మన విద్యావిధానం కోల్పోతోంది ఆ సృజనశీలతనే. ఒకప్పుడు గురుకులాల్లో అన్ని వయసుల పిల్లలూ అన్ని పనులూ చేస్తూ కలిసి చదువుకునేవారు. ఆ తరవాత వేర్వేరు స్థాయుల్లో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలు ఉండేవి. ఇప్పుడలా కాదు, నర్సరీలో చేర్పిస్తే పన్నెండో తరగతివరకూ బడి మారకూడదని విద్యాసంస్థలూ, అదే సుఖమని తల్లిదండ్రులూ అభిప్రాయపడుతున్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 15 లక్షల పాఠశాలల్లో 26 కోట్లమంది పిల్లలు చదువుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖల ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈ పాఠశాలలన్నీ కొద్దోగొప్పో ఒకే తరహా పాఠ్యాంశాలను కలిగి ఉంటాయి. బోధనా విధానంలోనూ పెద్దగా తేడా ఉండదు. దశాబ్దాల తరబడి అవే పాఠాలు, అవే పరీక్షలు. దాంతో కాలానుగుణమైన మార్పులను సంప్రదాయ విద్యావిధానం ప్రతిబింబించలేకపోతోంది. ఇది ప్రపంచవ్యాప్త సమస్య. తరగతిలో నలభై నుంచి అరవై మంది పిల్లలు ఉండటం వల్ల ఎవరిపైనా వ్యక్తిగత శ్రద్ధ చూపే సమయం టీచరుకు ఉండదు. పిల్లలందరూ ఎవరికి వారే ప్రత్యేకం అన్నది జగమెరిగిన సత్యం. అయినా కేవలం ఒకే వయసు వారన్న ఒక్క కారణంతో అందరికీ ఒకేలా బోధించే విధానం అమలవుతోంది. ఆ మూసలో ఇమడలేకపోతున్న పిల్లల్ని ఏం చేయాలో తెలియని పరిస్థితి తల్లిదండ్రులది. సరిగ్గా అలాంటి వారికోసమే అన్నట్లుగా వచ్చాయి మైక్రో స్కూల్స్.

**గత పదేళ్లలోనే...**

చాలాకాలంగా అక్కడక్కడా ఒకటీ అరాగా ఉంటూ వచ్చిన ఈ చిన్న స్కూళ్లు ఒక ఉద్యమ స్థాయిలో విస్తరించింది గత దశాబ్దంలోనే. ఇంటర్నెట్ వ్యాప్తి, ఆన్‌లైన్‌లోనూ పాఠాలు అందుబాటులోకి రావడం... వాటి విస్తృతికి ఊతమిచ్చింది. అమెరికాలో లక్ష దాకా మైక్రో స్కూల్స్ ఉన్నాయి. మన దేశంలోనూ ముంబయి, దిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి నగరాల్లో దాదాపు మూడువేల వరకు మైక్రోస్కూల్స్ ఉండొచ్చని అంచనా. ఈ స్కూళ్లలో 15 మందితో మొదలెట్టి అత్యధికంగా 150 మంది విద్యార్థులు మాత్రమే ఉంటారు. అన్ని వయసులవారూ కలిసి బృందాలుగా ఏర్పడటంతో 'పీర్ లెర్నింగ్' అంటే- ఒకర్ని చూసి మరొకరు నేర్చుకుంటారు. పాఠ్యపుస్తకాలపై ఆధారపడకుండా అంశాలవారీగా, ప్రాజెక్టుల ఆధారంగా శిక్షణ ఇస్తారు.

## కీరదోస ఎలా తినాలి తొక్క తీశా తీయకుండానా



సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది.. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు.

**1 / 5**

సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**2 / 5**

కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు.

**3 / 5**

అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది. అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది.

**4 / 5**

దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి. దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి.

## బండి మీద బజ్జీలు, పునుగులు మీ ఫేవరెట్టా ఈ 3 వ్యాధులు రావడం గ్యారెంటీ



రోడ్డు పక్కన బజ్జీలు, పునుగులు తినడం చాలా మందికి అలవాటు అయినప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు రుచికరమైనవి అయినా, వాటి తయారీలో పరిశుభ్రత, నాణ్యత లోపిస్తే ఆరోగ్య సమస్యలు తప్పవు. స్వల్పకాలిక సమస్యలైన ఫుడ్ పాయిజనింగ్ నుండి దీర్ఘకాలిక సమస్యలైన గుండె జబ్బుల వరకు ప్రమాదాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా తినేవారిలో ఈ 3 రకాల వ్యాధుల ప్రమాదం తప్పదు.. రోడ్డు పక్కన స్టాళ్లలో విక్రయించే బజ్జీలు, పునుగులు రుచికరమైనవి, సరసమైనవి అయినప్పటికీ, వీటిని తరచూ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ ఆహారాలు తయారీలో ఉపయోగించే పదార్థాలు, వంట పద్ధతులు, పరిశుభ్రత స్థాయిలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ ఆర్టికల్‌లో రోడ్డు పక్కన వేసే బజ్జీలు, పునుగులు తినడం వల్ల కలిగే సంభావ్య సమస్యలను వివరిస్తాము.

### పరిశుభ్రత లేకపోవడం వల్ల సమస్యలు

రోడ్డు పక్కన స్టాళ్లలో తరచూ పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉంటాయి. ఉపయోగించే నీరు, వంట సామగ్రి, చేతులు శుభ్రంగా లేకపోతే, బ్యాక్టీరియా, వైరస్‌లు ఆహారంలో కలుస్తాయి. ఇవి ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, డయేరియా, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. కొన్ని సందర్భాల్లో, హెపటైటిస్ %ూ%, సాల్మొనెల్లా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కూడా సంభవించవచ్చు.

### నూనె నాణ్యత వల్ల ఆరోగ్య సమస్యలు

బజ్జీలు, పునుగులు వేయడానికి ఉపయోగించే నూనె తరచూ పదేపదే వేడి చేయబడుతుంది. ఇలా చేయడం వల్ల నూనెలో ట్రాన్స్ ఫ్యాట్స్, ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి, ఇవి గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థాయిల పెరుగుదలకు కారణమవుతాయి. అలాగే, నాణ్యత లేని లేదా కల్తీ నూనె ఉపయోగించడం వల్ల జీర్ణ సమస్యలు, కాలేయ ఒత్తిడి వంటివి ఎదురవుతాయి.

### అధిక కేలరీలు, ఊబకాయం

బజ్జీలు, పునుగులు పాత నూనెలో వేయబడతాయి, ఇవి అధిక కేలరీలను కలిగి ఉంటాయి. తరచూ ఈ ఆహారాలను తినడం వల్ల ముఖ్యంగా మూడు రకాల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అవే బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఆహారాలలో ఉండే అధిక కొవ్వు, ఉప్పు రక్తపోటు, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి.

### జీర్ణ సమస్యలు

ఈ ఆహారాలు తరచూ బరువైనవి, జీర్ణం కావడానికి సమయం పడతాయి. అధిక నూనె, మసాలాల వాడకం వల్ల అజీర్ణం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు రావచ్చు. కొన్ని స్టాళ్లలో వాడే మైదా, కల్తీ పదార్థాలు జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి.

### అలర్జీలు, ఆహార సున్నితత్వం

రోడ్డు పక్క స్టాళ్లలో ఉపయోగించే పదార్థాలు ఎల్లప్పుడూ తాజాగా లేదా నాణ్యమైనవిగా ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో, కల్తీ రంగులు, సంరక్షణ పదార్థాలు లేదా అస్వచ్ఛమైన పదార్థాలు అలర్జీలకు కారణమవుతాయి. ఇవి చర్మంపై దద్దుర్లు, శ్వాస సమస్యలు లేదా ఆహార సున్నితత్వ లక్షణాలను కలిగించవచ్చు.

## మర్చిపోకుండా ఉండేందుకు జపనీస్ వాడే మైండ్ ట్రిక్స్ తెలిస్తే షాకవ్వాల్సిందే



తెలివితేటలు, క్రమశిక్షణ వంటి పదాలు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది జపాన్ దేశమే. వీరి ఇంటిలిజెన్స్ ను ఉపయోగించి చేసే తయారు చేసే టెక్నాలజీకి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అయితే, వీరు ఏ విషయాన్నైనా మర్చిపోకుండా ఎలా గుర్తుపెట్టుకుంటారు అనేది అంతుచిక్కని విషయం. అందుకోసం వీరు కొన్ని టెక్నిక్స్ ను ఉపయోగిస్తారట. వీటివల్లే వారు అంత తెలివిగా ఉంటారంటారు. అవేంటో చూద్దాం. మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచేందుకు షిచిడా పద్ధతి ఉపయోగపడుతుంది. ఈ విధానంలో సమాచారాన్ని రంగుల బొమ్మలు లేదా కథల రూపంలో ఊహించుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు, ఒక జాబితాను గుర్తుంచుకోవాలంటే, దానిని ఒక సజీవ కథగా మార్చి, మెదడు సృజనాత్మక భాగాన్ని ఉత్తేజపరచడం ద్వారా గుర్తుంపు సులభమవుతుంది. ఈ పద్ధతి జపాన్ విద్యా విధానాల్లో విస్తృతంగా ఉపయోగిస్తుంటారు.ఎన్-బ్యాక్ టెక్నిక్‌ట ఎన్-బ్యాక్ టెక్నిక్ మెదడు గుర్తుంచుకునే సామర్థ్యాన్ని, ఏకాగ్రతను పెంచే మానసిక వ్యాయామం. ఈ పద్ధతిలో ఒక వరుసలోని అంశాలను కొన్ని దశల ముందు నుంచి గుర్తుచేసుకోవాలి. ఉదాహరణకు, రెండు లేదా మూడు అంశాల ముందు ఉన్న వాటిని గుర్తుంచుకోవడం. ఈ విధానం ద్వారా క్రమంగా మెదడు పనితీరు మెరుగుపడి, సమాచారాన్ని త్వరగా గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది.

### చంకింగ్ (కాంజీ నేర్చుకునే శైలి)

సంక్లిష్ట సమాచారాన్ని చిన్న, సులభమైన భాగాలుగా విభజించడం చంకింగ్ పద్ధతి యొక్క ప్రధాన ఉద్దేశం. జపాన్ కాంజీ అక్షరాలను నేర్చుకునే విధానం నుంచి ఈ టెక్నిక్ పుట్టింది. ఉదాహరణకు, ఒక పెద్ద సంఖ్యను గుర్తుంచుకోవాలంటే, దానిని చిన్న సమూహాలుగా విభజించి నేర్చుకోవడం ద్వారా మెదడుకు సులభతరం అవుతుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంలో సహాయపడుతుంది.

### స్పేస్డ్ రిపిటీషన్

సమాచారాన్ని దీర్ఘకాలం గుర్తుంచుకోవడానికి స్పేస్డ్ రిపిటీషన్ అనేది ఒక శక్తివంతమైన పద్ధతి. ఈ టెక్నిక్‌లో సమాచారాన్ని నిర్దిష్ట వ్యవధులలో (ఉదాహరణకు, 1 రోజు, 3 రోజులు, 7 రోజులు) పునరావృతం చేయడం జరుగుతుంది. భాషా నేర్చుకోవడంలో ఈ పద్ధతి ఎక్కువగా ఉపయోగించబడుతుంది. క్రమం తప్పకుండా పునరావృతం చేయడం వల్ల మెదడు సమాచారాన్ని బలంగా నిలుపుకుంటుంది.

### మైండ్ మ్యాపింగ్ (బుజాన్ శైలి)

మైండ్ మ్యాపింగ్ అనేది సమాచారాన్ని దృశ్య రూపంలో రూపొందించే పద్ధతి. ఒక కేంద్ర ఆలోచన చుట్టూ సంబంధిత విషయాలను చిత్రం లేదా రేఖాచిత్రం రూపంలో అనుసంధానం చేయడం ద్వారా ఈ టెక్నిక్ పనిచేస్తుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంతో పాటు, దానిని సులభంగా గుర్తుంచుకోవడంలో సహాయపడుతుంది. జపాన్ విద్యార్థులు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.

### పురుసాటో జ్ఞాపక టెక్నిక్

పురుసాటో టెక్నిక్ సమాచారాన్ని మనసుకు సుపరిచితమైన స్థలాలు లేదా వ్యక్తిగత జ్ఞాపకాలతో అనుసంధానం చేసే పద్ధతి. ఉదాహరణకు, మీ సొంత ఊరిలోని ఒక ప్రదేశంతో సమాచారాన్ని జోడించడం ద్వారా భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరచుకోవచ్చు. ఈ భావోద్వేగ అనుబంధం మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచడంలో సహాయపడుతుంది.

## బరువు తగ్గడానికి డైట్ చేస్తున్నాం పొరపాటున కూడా తొద్దు



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అధిక బరువు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో బరువు తగ్గేందుకు తినే ఆహారం విషయంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. స్పెషల్ డైట్ ని ఫాలో అవుతారు. డైట్ లో పండ్లు తినడం ఆరోగ్యకరమైనదని భావిస్తారు. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి ఉపయోగపడవు. డైటింగ్ చేస్తున్నప్పుడు మీ డైట్‌లో ఏ పండ్లను చేర్చుకోకూడదో ఈ రోజు తెలుసుకుందాం.. బరువు తగ్గడానికి డైటింగ్ ప్రారంభించినప్పుడు మొదట తినే ఆహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలను చేర్చుకోవడంపై దృష్టి పెడతారు. అందులో పండ్లను ఆరోగ్యకరమైన ఎంపికగా భావించి ప్రతిరోజూ వాటిని తినడం ప్రారంభిస్తారు. పండ్లలో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాదు శరీరానికి మేలు చేసే ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి సహాయపడవని మీకు తెలుసా? అవును కొన్ని పండ్లలో సహజ చక్కెర , కేలరీలు ఉంటాయి. అవి మీ బరువు తగ్గించే ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయి. తరచుగా ప్రజలు ఆరోగ్యంగా ఉన్నామని భావిస్తూ కొన్ని రకాల పండ్లను తీసుకుంటారు. ఈ రోజు డైటింగ్ చేసేవారు ఏ ఏ పండ్లకు దూరంగా ఉండాలో తెలుసుకుందాం..

అరటిపండ్లు: అరటిపండ్లలో అధిక మొత్తంలో చక్కెర, కేలరీలు ఉంటాయి. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 100-120 కేలరీలు, అధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఎవరైనా డైటింగ్ చేస్తుంటే శరీరంలో కేలరీల సమతుల్యతను పాడు చేస్తుంది.

ద్రాక్ష: ఇవి తియ్యగా ఉంటాయి. వీటిలో చాలా సహజ చక్కెర ఉంటుంది. వీటిని ఎక్కువ పరిమాణంలో తింటే బరువు తగ్గడానికి బదులుగా పెరుగుతారు. అలాగే ఇవి త్వరగా జీర్ణమవుతాయి. కనుక మీకు త్వరగా ఆకలి అనిపిస్తుంది. అతిగా తినే అవకాశం ఉంది.

అజర్‌బైజాన్, టర్కీదేశాలను బహిష్కరించాలని భారతీయులు పిలుపు..

పుచ్చకాయ: పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా పుచ్చకాయలో ఎక్కువగా ఉంటుంది. దీని అర్థం ఇది త్వరగా చక్కెరగా మారుతుంది. ఇన్సులిన్ స్పైక్‌లకు కారణమవుతుంది. కనుక పుచ్చకాయ బరువు తగ్గడాన్ని అడ్డుకుంటుంది.

మామిడి పండు: సాధారణ డైట్ తీసుకునే వారికి వేసవి పండ్లు తగినవి కావు. మామిడి పండ్లలో చాలా సహజ చక్కెర, కేలరీలు ఉంటాయి. ముఖ్యంగా పండిన మామిడి పండ్లు బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మది చేస్తాయి. కనుక వీలైతే, వీటిని డైట్ చేసేవారు దూరం పెట్టండి.

పైనాపిల్: పైనాపిల్‌లో కూడా అధిక మొత్తంలో ఫ్రక్టోజ్ ఉంటుంది. ఎవరైనా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే పరిమిత పరిమాణంలో తినండి. దీనిని భారీ మొత్తంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

### ఏ పండ్లు తినాలంటే

డైటింగ్ చేస్తున్నప్పుడు అన్ని రకాల పండ్లను మానేయాల్సిన అవసరం లేదు. పండ్లను తెలివిగా ఎంచుకుని తినాలి. డైటింగ్ చేస్తున్నప్పుడు ఆపిల్, బొప్పాయి, జామ, బెర్రీలు, నేరేడు పండ్లను తినవచ్చు. వీటిలో కేలరీలు తక్కువగా..ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

## కంటి దురద ఈ వ్యాధికి ప్రారంభ సంకేతం బీ కేర్ ఫుల్ బ్రదర్

వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని.. ఇటీవలి కాలంలో కళ్ళు దురద సాధారణ సమస్యగా మారింది. వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కళ్ళు దురదకు కారణమేమిటి? వాటిని నివారించడానికి ఇక్కడ కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**అలెర్జీ**

దుమ్ము లేదా ఇతర అలెర్జీ కారకాలు కళ్ళలో దురద, ఎరుపు, నీరు కారడానికి కారణమవుతాయి.

**పొడి కళ్ళు**

కళ్ళు తగినంత నీటిని ఉత్పత్తి చేయనప్పుడు లేదా కన్నీళ్లు చాలా త్వరగా పొడి బారినప్పుడు దురదగా మారుతాయి. స్క్రీన్‌ల ముందు ఎక్కువ సమయం గడపడం, ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించడం లేదా తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం గడపడం వల్ల కూడా ఇది సంభవించవచ్చు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

**కంటి ఇన్ఫెక్షన్**

కండ్లకలక వంటి బాక్టీరియల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్లు దురద, కళ్ళు ఎర్రబడటానికి కారణమవుతాయి.

**కాంటాక్ట్ లెన్సులు**

కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, ఎక్కువసేపు వాటిని ధరించడం వల్ల కళ్ళు దురద లేదా అసౌకర్యంగా ఉంటాయి.

పర్యావరణ కారకం కాలుష్యం, పొగ లేదా ఇతర రసాయనాలు కళ్ళను చికాకు కలిగిస్తాయి. వేసవి ఎండ వేడి లేదా శీతాకాలపు చల్లని గాలి కళ్ళ చికాకు, దురదకు కారణమవుతాయి.

**మందుల దుష్ప్రభావాలు**

కొన్ని మందులు కళ్ళు ఎండిపోయి దురదకు కారణమవుతాయి. బ్లెఫారిటిస్ (కనురెప్పల వాపు), తామర లేదా థైరాయిడ్ సంబంధిత సమస్యలు కూడా కళ్ళ దురదకు కారణమవుతాయి. కొన్ని సందర్భాల్లో



డయాబెటిస్ లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు కూడా కళ్ళను ప్రభావితం చేస్తాయి. కొన్నిసార్లు వేడి వస్తువులను తిన్న తర్వాత కూడా దురద, కళ్ళు ఎర్రబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సందర్భంలో పుష్కలంగా నీరు తాగడం, టీ- కాఫీ వంటి పానీయాలు తీసుకోకపోవడం మంచిది. సమస్య తీవ్రమైతే వైద్యుడిని తప్పనిసరిగా కలవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

## ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా ఇకపై పారేయకండి ఇలా వాడితే బోలెడన్ని లాభాలు



నిమ్మకాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ తాజా నిమ్మకాయల కంటే ఎండిన నిమ్మకాయలలో ఎక్కువ పోషకాలు ఉంటాయని మీకు తెలుసా? అవును.. ఎండిన నిమ్మకాయల్లో విటమిన్ సి , ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయట. ఈ పోషకాలు శరీర ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అందుకే మీరు ఇంట్లో ఎండిన నిమ్మకాయలను పారేస్తుంటే.. ఈరోజే వాటిని పారేయడం మానేయండి. ఎందుకంటే ఎండిన నిమ్మకాయ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా? ఇకపై పారేయకండి.. ఇలా వాడితే బోలెడన్ని లాభాలు.. ఎండిన నిమ్మకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, పేగు సంబంధిత రుగ్మతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్‌ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. వాతావరణంలోని మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. ఎండిన నిమ్మకాయలను తక్కువ మొత్తంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఎండిన నిమ్మకాయల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ అంశాలు మన చర్మానికి మంచివి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం శుభ్రంగా, ప్రకాశవంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న మచ్చలు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎండిన నిమ్మకాయలలో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా ఆకలి తగ్గుతుంది. అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎండిన నిమ్మకాయలు సహజ నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. అవి శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా శరీరాన్ని శుభ్రపరిచే ప్రక్రియలో సహాయపడతాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, జీర్ణ రసాయనాలను కూడా అందిస్తాయి.

### దీన్ని ఎలా తినాలి?

ఎండిన నిమ్మకాయలను నేరుగా తినవచ్చు లేదా చాట్స్‌లో లేదా ఇతర వంటకాలకు జోడించడం ద్వారా తినవచ్చు. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు. ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!

గమనిక: ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

# సినిమా చిత్రం

## 'మిరాయ్' టీజర్.. గూస్ బంప్స్ పక్కా..




హనుమాన్ మూవీతో టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా ఎలాంటి గుర్తింపు సంపాదించుకున్నారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సూపర్ యోధగా సినిమాలో కనిపించనున్నారు. అయితే అనౌన్స్మెంట్ నుంచే మూవీపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న మిరాయ్ మూవీలో రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తున్నారు. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన విడుదల కానున్న మిరాయ్ మూవీపై ఇప్పటికే ఆడియన్స్ మంచి హోప్స్ పెట్టుకున్నారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ లు సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. తాజాగా మోస్ట్ అవైటెడ్ టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. జరబోయేది మారణహోమం.. శిథిలం కాబోతుంది అశోకుడి ఆశయం.. కలియుగంలో పుట్టిన ఏ శక్తి దీన్ని ఆపలేదు అంటూ జయరాం డైలాగ్ తో టీజర్ గ్రాండ్ గా మొదలైంది. ఆ తర్వాత మంచు మనోజ్ ఎంట్రీ ఇచ్చారు. ఇట్స్ మై టర్న్ అంటూ ఆసక్తి రేపారు. శ్రియ కీలక పాత్రలో కనిపించారు. ఇంతలో యోధగా తేజ.. తొమ్మిది పుస్తకాలు.. 100 ప్రశ్నలు.. ఒక స్టిక్.. బిగ్ అడ్వెంచర్ అంటూ టీజర్ ను మరో రేంజ్ లోకి తీసుకెళ్లారు. ఓవరాల్ గా టీజర్.. గూస్ బంప్స్ తెప్పిస్తుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ ఏదేమైనా మిరాయ్ టీజర్ మాత్రం ఊహించని రతిలో ఉంది. మంచు మనోజ్, తేజ సజ్జా నటన అదిరిపోయింది. గౌర హరి అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అయితే వేరే లెవెల్. టీజర్ లోని విజువల్స్ అయితే హాలీవుడ్ మూవీని తలపించినట్లు ఉన్నాయి. చివర్లో రాముని రాకపై చూపించిన విజువల్ ఊహించని రీతిలో ఉందనే చెప్పాలి. ముఖ్యంగా నిర్మాతల రిచ్ వాల్యూస్ క్లియర్ గా కనిపిస్తున్నాయి. అద్భుతంగా ఉన్నాయి. మంచు మనోజ్, తేజ సజ్జా యాక్షన్ సీన్స్ లో ఎక్కడా అస్సలు కాంప్రమైజ్ అయినట్లు లేదు. ప్రతీ విషయంలో డైరెక్టర్ జాగ్రత్తలు తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. రితికా నాయక్ స్క్రీన్ ప్రెజెన్స్ కూడా బాగుంది. అలా టీజర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటూ.. మెప్పిస్తూ.. దూసుకుపోతోంది. మూవీ బ్లాక్ బస్టర్ అనే నమ్మకం క్రియేట్ చేస్తోంది.

## విశ్వంభర అదంత ఈజీ కాదంతే..?



మెగాస్టార్ చిరంజీవి వశిష్ట కాంబినేషన్ లో వస్తున్న విశ్వంభర సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది. యువి క్రియేషన్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా ఎం.ఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఐతే ఈ సినిమాను అసలైతే ఈ సంక్రాంతికే రిలీజ్ చేయాలని అనుకున్నారు కానీ అది కుదరలేదు. సమ్మర్ కైనా వస్తుందనుకున్న మెగా ఫ్యాన్స్ కి నిరాశ తప్పలేదు. మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే కానుకగా విశ్వంభర రిలీజ్ ఉంటుందని అంటున్నారు. అది కూడా అఫీషియల్ గా చెప్పలేదు. ఐతే విశ్వంభర సినిమా గ్రాఫిక్స్ కి ఎక్కువ టైం తీసుకుంటున్నారని తెలుస్తుంది. సినిమాలో వి.ఎఫ్.ఎక్స్ వర్క్ సినిమాకు చాలా ఇంపార్టెంట్ అనే కారణంతోనే కాస్త ఎక్కువ ఫోకస్ తో ఆ పనులు చేస్తున్నారట. ఐతే ఈమధ్య గ్రాఫిక్స్ తో కూడిన సినిమాల విషయంలో కూడా ఆడియన్స్ చాలా అబ్సర్వేట్ చేస్తున్నారు. ముఖ్యంగా హాలీవుడ్ సినిమాల్లో గ్రాఫిక్స్ ని కూడా చూసే వెసులు బాటు ఉంది కాబట్టి కచ్చితంగా విశ్వంభర సినిమాను వాటితో పోల్చే ఛాన్స్ ఉంటుంది. మరి విశ్వంభర టీం ఆ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అన్నది చూడాలి. మెగాస్టార్ చిరంజీవి జగదేక వీరుడు అతిలోకసుందరి సినిమా రేంజ్ లో విశ్వంభర ని తెరకెక్కిస్తున్నారు. ఐతే ఈ సినిమా వచ్చి 30 ఏళ్ల పైన అవుతుంది సో ఇప్పుడు విశ్వంభరతో నెక్స్ట్ లెవెల్ టార్గెట్ పెట్టారని తెలుస్తుంది. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ మెగాస్టార్ చిరంజీవి కూడా విశ్వంభర సినిమా మీద చాలా హోప్స్ తో ఉన్నట్టు అనిపిస్తుంది. ఈ సినిమా ఆయన పార్ట్ పూర్తి కాగా నెక్స్ట్ చేస్తున్న అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నారు చిరు. ఐతే విశ్వంభర రిలీజ్ ఎప్పుడు సినిమా ప్రమోషన్స్ ఎప్పుడు మొదలు పెడతారు అన్నది తెలియాల్సి ఉంది. త్రిష తో పాటు ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, ఆషిక రంగనాథ్ లు కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారని తెలుస్తుంది. విశ్వంభర సినిమా మరోసారి ఆడియన్స్ కి ఒక సూపర్ విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు రాబోతుంది. ఈ సినిమాపై ఉన్న అంచనాలను అందుకుంటే మాత్రం పాన్ ఇండియా లెవెల్ లో సంచల నాలు క్రియేట్ చేస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## దీపికా రిజెక్ట్ చేసిన సినిమాలివే



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో తెరకెక్కనున్న భారీ బడ్జెట్ సినిమా స్పిరిట్. అనౌన్స్మెంట్ తోనే భారీ అంచనాలు సాధించిన ఈ సినిమా ఎప్పుడెప్పుడు సెట్స్ పైకి వెళ్తుందా అని డార్లింగ్ ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ తర్వాత కొన్ని కారణాల వల్ల ఆమె ప్రాజెక్టు నుంచి తప్పుకుందని కొంద రంటుంటే, మరికొందరు కావాలనే దీపికాను స్పిరిట్ నుంచి తప్పించారని అన్నారు. కారణా లేవైనా సరే దీపికా మాత్రం స్పిరిట్ లో నటిం చడం లేదు. సందీప్ రెడ్డి దర్శకత్వంలో ప్రభాస్ పక్కన దీపికా నటిస్తే బావుంటుందని ఆయన ఫ్యాన్స్ ఎంతో ఆశపడ్డారు కానీ ఆ ఛాన్స్ ను దీపికా మిస్ చేసుకుంది. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ అయితే దీపికా ఇన్నేళ్ల తన కెరీర్లో వివిధ కారణాలతో కొన్ని సినిమాలను మిస్ చేసుకుంది. అలా అమ్మడు మిస్ చేసుకున్న సినిమాల్లో కొన్ని సినిమాలు సూపర్ హిట్లు కాగా మరికొన్ని యావరేజ్ గా నిలిచాయి. అయితే దీపిక చేయలేక నో చెప్పిన సినిమాల లిస్ట్ కాస్త పెద్దగానే ఉంది. మరి లిస్ట్ ఏంటి? వాటిలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాలేంటన్నది చూద్దాం. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో 2022లో తెరకెక్కిన గుంగూబాయి కథియావాడి సినిమా ఆఫర్ ముందుగా దీపికాకే వచ్చిందట. కానీ అప్పుడు కొన్ని కారణాల వల్ల దీపికా ఆ సినిమాను చేయలేకపోయింది. దీంతో ఆ ఛాన్స్ అలియా భట్ కు వెళ్లింది. ఆ సినిమాలో తన నటనకు అలియా ఏకంగా నేషనల్ అవార్డును కూడా అందుకుందనే విషయం తెలిసిందే. ఇక రణ్‌బీర్ కపూర్ హీరోగా 2011లో వచ్చిన రాక్‌స్టార్ సినిమాను కూడా దీపికా చేయాల్సింది. దీపికా ముందుగా ఈ సినిమాను చేద్దామనుకున్నప్పటికీ ఆ తర్వాత కాల్షీట్స్ కుదరకపోవడంతో ఒప్పుకోలేకపోయింది. ఈ సినిమా కూడా సూపర్ హిట్ గా నిలిచింది. 2016లో వచ్చిన సుల్తాన్ సినిమా ఆఫర్ కూడా ముందు దీపికాకే వెళ్లింది కానీ వేరే ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల సుల్తాన్ ను చేయలేకపోయింది దీపికా. 2015లో వచ్చి ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్7లో కూడా దీపికా యాక్ట్ చేయాల్సింది. కానీ అదే టైమ్ లో దీపికా రామ్ లీలా సినిమా చేస్తున్నందునఈ సినిమాను రిజెక్ట్ చేసింది. ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. 2013లో ధూమ్3 సినిమాలో ఆఫర్ వచ్చినప్పటికీ ఆ టైమ్ లో తన డేట్స్ ఖాళీగా లేకపోవడంతో దాన్ని మిస్ చేసుకుంది. ఇక జబ్ తక్ హై జాన్ సినిమాలో కోసం కూడా ముందుగా దీపికానే అప్రోచ్ అయ్యారట.

## 'సలార్' మళ్లీ నెం.1... ఇదే సాక్ష్యం



హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందిన 'సలార్' సినిమా 2023 డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కేజీఎఫ్ సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో సలార్ సినిమాపై మొదటి నుంచి అంచనాలు భారీగా పెరిగాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సలార్ సినిమాను భారీ యాక్షన్ సన్నివేశాలతో ప్రశాంత్ నీల్ రూపొందించాడు. ప్రభాస్ ఫ్యాన్స్ మాత్రమే కాకుండా అన్ని భాషల్లోనూ యాక్షన్ సినిమాలను ఇష్టపడే వారు ఈ సినిమాను తెగ ఆధరించారు. దాంతో థియేట్రికల్ రిలీజ్ అయ్యి దాదాపుగా వెయ్యి కోట్ల వసూళ్లు రాబట్టగా, ఓటీటీ స్ట్రీమింగ్‌లో ఎన్నో రికార్డులను ఈ సినిమా దక్కించుకుని అరుదైన సినిమాగా నిలిచింది. సాధారణంగా అన్ని సినిమాలు ఒకటి లేదా రెండు ఓటీటీల్లో మాత్రమే స్ట్రీమింగ్ అవుతూ ఉంటాయి. కానీ ఈ సినిమా ఏకంగా ఏడు ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో స్ట్రీమింగ్ అయింది. థియేట్రికల్ రిలీజ్ అయిన నెల రోజుల తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ మొదలు పెట్టిన సలార్ అన్ని భాషల్లోనూ విశేష ఆదరణ సొంతం చేసుకుంది. ఈ మధ్య కాలంలో ఓటీటీ ప్లాట్ ఫామ్స్ ఎక్కువగా ఆన్‌డ్రాయిడ్ టీవీల్లో వాడుతూ ఉన్నారు. మొబైల్‌లో ఓటీటీలను వినియోగించడం కాస్త తక్కువే అని చెప్పాలి. అయితే సలార్ సినిమా మొబైల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలో అత్యధికంగా చూడబడిన సినిమాగా నిలిచింది అంటూ నిల్సన్ అనే సంస్థ సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, జియో హాట్ స్టార్, సోనీ లివ్, జీ5, ఎంఎక్స్ ప్లేయర్ ఇలా పలు భాషల్లో వివిధ భాషల్లో సలార్ అందుబాటులో ఉంది. లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్కులు మొబైల్ ద్వారా సలార్ సినిమాను చూసినట్లుగా నిల్సన్ సర్వేలో వెల్లడి అయింది. మొబైల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ల్లో ఎక్కువగా వెబ్ సిరీస్‌లను చూస్తూ ఉంటారని, ఆ తర్వాత ఇంగ్లీష్ వెబ్ సిరీస్‌లను చూస్తూ ఉంటారు. కానీ మార్చి 2025 లెక్కల ప్రకారం సలార్ సినిమాను మొబైల్ స్క్రీన్ పై అత్యధికులు చూశారని వెల్లడి అయింది. ప్రభాస్ అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రముఖంగా షేర్ చేస్తూ సందడి చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ సలార్ సినిమా పార్ట్ 1 లో మిగిలి ఉన్న ప్రశ్నలకు పార్ట్ 2 లో సమాధానం చెప్పాల్సి ఉంది. ఎన్నో ప్రశ్నాలకు ప్రశాంత్ నీల్ సలార్ 2 లో సమాధానం ఇస్తాడని అభిమానులు, సినీ ప్రేమికులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ సినిమాతో బిజీగా ఉన్నాడు. దాంతో ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబో 'సలార్ 2' ఎప్పుడు మళ్లీ సెట్స్ పైకి వెళ్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మెజార్టీ పార్ట్ షూటింగ్ పూర్తి చేసి ఉంటాడని కొందరు అంటూ ఉంటే, సలార్ 2 సినిమా షూటింగ్ ఇంకా ప్రారంభం కాలేదని కొందరు అంటున్నారు. మొత్తానికి సలార్ విడుదలై దాదాపు రెండేళ్లు కావస్తున్నా వార్తల్లో నిలుస్తూనే ఉంది.

## 'కుబేర' బిగ్ అప్‌డేట్ వచ్చింది చూశారా..!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, తెలుగు స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబోలో రూపొందిన సినిమా 'కుబేర'. ఈ సినిమాలో నాగార్జున కీలక పాత్రలో నటించగా, రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించడంతో టాలీవుడ్‌లోనూ అంచనాలు భారీగా ఉన్నాయి. తమిళ్‌తో పాటు, తెలుగులో ఏక కాలంలో రూపొందిన కుబేర సినిమాను జూన్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. కుబేర సినిమా ట్రైలర్ ఇటీవలే విడుదలైంది. నాగార్జున పాత్రతో పాటు ధనుష్ పాత్రపై ఆసక్తి పెరుగుతూనే ఉంది. ఇద్దరి మధ్య ఉండే సంబంధం, ఇద్దరిని కలిపే పరిస్థితులు చాలా ఆసక్తిగా ఉంటాయని ట్రైలర్ ను చూస్తే అనిపిస్తుంది అంటూ ప్రేక్షకులు కామెంట్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో చాలా కాలం క్రితమే ఆడియో విడుదల కార్యక్రమాలు కాల గర్భంలో కలిసి పోయాయి. కానీ తమిళనాట ఇంకా ఆడియో విడుదల కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉండే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లు కోలీవుడ్‌లో ఉండవు. అందుకే కుబేర సినిమాకు చెన్నైలో భారీ ఎత్తున ఆడియో విడుదల కార్యక్రమం ను నిర్వహించేందుకు గాను ఏర్పాట్లు జరిగాయి. కుబేర సినిమా ఆడియో విడుదలకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. జూన్ 1 న చెన్నైలోని శ్రీ సాయిరామ్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లియో ముత్తు ఇండోర్ స్టేడియంలో ఈ బిగ్ ఈవెంట్‌ను చేయబోతున్నారు. తెలుగు ఈవెంట్ సంస్థ అయిన శ్రేయాస్ మీడియ ఈ ఆడియో విడుదల కార్యక్రమం ను నిర్వహించనుంది. ే కుబేర ఆడియో విడుదల కార్యక్రమంకు నాగార్జున హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా రష్మిక మందన్న సైతం పాల్గొంటుందని తెలుస్తోంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న ముగ్గురు ఆడియో విడుదల కార్యక్రమంలో పాల్గొంటే కచ్చితంగా బిగ్ సక్సెస్ కావడం ఖాయం. ధనుష్ ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ధనుష్ తెలుగు దర్శకుడితో కలిసి చేస్తున్న రెండో సినిమా ఇది. కనుక ఆయన అభిమానులతో పాటు, తెలుగు ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమాను రూపొందించారని ట్రైలర్‌ను చూస్తే అర్థం అవుతుంది. డిస్ట్రిబ్యూటర్ ఫుల్ ఫైర్ సాధారణంగా ధనుష్ సినిమాలు చాలా స్పీడ్‌గా రూపొందుతూ ఉంటాయి. కానీ కుబేరా సినిమాకు ఎక్కువ సమయం తీసుకున్నాడు. దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్‌కి ఏడాది సమయం తీసుకున్నాడు. అలాగే సినిమా షూటింగ్‌కి సైతం ఎక్కువ సమయం తీసుకున్నాడు. దాంతో ఈ సినిమా ప్రకటించినప్పటి ఇప్పటి వరకు దాదాపు రెండేళ్ల సమయం పట్టింది. ధనుష్ ఫ్యాన్స్ మాత్రమే అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా కుబేరా సినిమా ఉండే అవకాశాలు ఉన్నాయి. కుబేర సినిమాతో పాటు ధనుష్ మరో రెండు సినిమాలతో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అందులో ధనుష్ సొంత దర్శకత్వంలో సినిమా కూడా ఉండబోతుంది.



## జైలర్2లో బాలీవుడ్ సీనియర్ హీరోయిన్?

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ ఏడు పదుల వయసులో కూడా ఫుల్ యాక్టివ్ గా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం సౌత్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్నారు రజినీకాంత్. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన షూటింగ్ ను పూర్తి చేసిన రజినీకాంత్ తన తర్వాతి సినిమాను జైలర్ ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో చేయనున్న సంగతి తెలిసిందే. జైలర్ సినిమాతో రజినీకాంత్ సృష్టించిన అల్లకల్లోలం మామూలుది కాదు. సినిమాలో తన వయసుకి తగ్గ పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకున్న రజినీకాంత్ ఆ సినిమాతో తన కెరీర్ బెస్ట్ హిట్స్ లో ఒకటిగా జైలర్ ను నిలిపారు. అలాంటి జైలర్ కు సీక్వెల్ గా ఇప్పుడు జైలర్2 వస్తోంది. ఈ సినిమా స్క్రిప్ట్ పై డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ గత కొంతకాలంగా వర్క్ చేస్తున్నాడు. మొన్నా మధ్య అనౌన్స్ అయిన ఈ సినిమాకు ఆల్రెడీ యాక్టర్ల ఎంపిక కూడా స్టార్ట్ అయింది. ఈ సినిమాలో రజినీకాంత్ సరసన విద్యాబాలన్ ను ఎంపిక చేసినట్టు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. జైలర్1లో రజినీకి భార్యగా రమ్యకృష్ణ కనిపించగా, ఇప్పుడు ఆయన పక్కన విద్యా బాలన్ ను ఎందుకు తీసుకుంటున్నారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. జైలర్ లో ఎలాగైతే శివరాజ్ కుమార్, మోహన్ లాల్, జాకీ ష్రాఫ్ గెస్ట్ రోల్స్ లో కనిపించారో, ఇప్పుడు జైలర్2 లో కూడా అలానే సర్‌ప్రైజింగ్ రోల్స్ ఉంటాయని అంటున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో నందమూరి బాలయ్య ఓ గెస్ట్ రోల్ లో కనిపించనున్నాడనే వార్త బయటికొచ్చింది. తాజాగా కింగ్ నాగార్జున జైలర్2లో విలన్ గా కనిపించబోతున్నాడని అంటున్నారు. కూలీలో ఇప్పటికే రజినీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్న నాగ్, ఇప్పుడు మరోసారి జైలర్2 లో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడట.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com